తెలంగాణ పేపర్

తెలుగు దినపత్రిక

అమెరికాలో ఆట మహాసభల్లో పాల్గొన్న ఉప ముఖ్యమంత్రి భట్టి

హైదరాబాద్ : ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అమెరికాలో జరుగుతున్న 'ఆట' (యం) మహాసభల్లో రెండవ రోజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సభలకు విచ్చేసిన ప్రవాస తెలుగు సోదరసోదరీమణులతో ఆత్మీయంగా ముచ్చటించారు. తరువాత ప్రాంగణంలో ఏర్పాటు చేసిన వివిధ స్టాళ్లను సందర్శించారు. ఖండాంతరాల్లో కూడా మన తెలుగు వారు ఐకమత్యంతో మన సంస్కృతిని చాటిచెబుతుండటం ఎంతో ఆనందంగా ఉందని అయన అన్నారు..

హైదరాబాద్ సంపుటి: 13 సంచిక : 256 | సంపాదకులు : నస్రీన్ ఖాన్ | మంగళవారం, ఆగస్టు 04, 2026 | పేజీలు : 8 వెల : రూ. 2/-

ఈ ఏడాది కుంభవృష్టి.. రంగం భవిష్యవాణిలో స్వర్ణలత



హైదరాబాద్: సికింద్రాబాద్ ఉజ్జయిని మహంకాళి అమ్మవారి బోనాల జాతర చివరి ఘట్టానికి చేరుకుంది. ఈ ఉత్సవాల్లో భాగంగా రంగం భవిష్యవాణిని మాతంగి స్వర్ణలత (గ్భుతీఱుశ్రీఘ్ష్ట్రు) వినిపించారు. తాను సంతోషంగా లేనని.. క్రోధంతో వచ్చానని భవిష్యవాణిలో చెప్పారు. మీ ప్రశ్నలకు ఎందుకు సమాధానం చెప్పాలని అడిగారు. మీరు నా మాటలు ఏమైనా ఆచరిస్తున్నారా..?అని ప్రశ్నించారు.

''ఈ ఏడాది కుంభవృష్టి ఉంది. వర్షాల్లో ప్రజలు కొట్టుకుపోయే పరిస్థితి ఉంది. ఈ ఏడాది ప్రాణనష్టం, అగ్ని ప్రమాదాలు సంభవిస్తాయి. వావి వరసలు మరిచి ప్రజలు ప్రవర్తిస్తున్నారు. తల్లిదండ్రులను రోడ్ల మీద వదిలేస్తున్నారు. నా విగ్రహ ప్రతిష్ఠ చేస్తే కోరికలు నెరవేరుస్తాను. ఆర్నెళ్లలో విగ్రహ ప్రతిష్ఠ జరగకపోతే వాడవాడలా ప్రాణనష్టమే'' అని మాతంగి స్వర్ణలత చెప్పారు. రంగం భవిష్యవాణితో ఈ బోనాల జాతర ముగియనుంది. ఈ నేపథ్యంలో భక్తులు భారీ సంఖ్యలో ఆలయానికి తరలివచ్చారు. రంగం అనంతరం అమ్మవారిని అంబారీపై ఊరేగించనున్నారు.

మత్తు వీడితే ఉజ్వల భవిత మీదే

యువతకు ప్రధాని మోదీ పిలుపు

'మాదకద్రవ్య రహిత భారత్' లక్ష్యంగా 100 వారాల ప్రచారం ప్రారంభం

ప్రతి ఆదివారం చర్చలు, క్రీడలు, యోగ, చిత్రలేఖన పోటీలు..



దిల్లీ: క్షణికమైన ఆనందాన్నిచ్చే మత్తు పదార్థాలు ఉజ్వల భవితను దెబ్బతీసి వ్యక్తిగత జీవితాన్ని గాఢాంధకారంలోకి నెట్టేస్తాయని ప్రధాని నరేంద్ర మోదీ హెచ్చరించారు. మాదకద్రవ్య రహిత సమాజం కోసం యువత ప్రతినబూనాలని పిలుపునిచ్చారు. ఎటువంటి మత్తు పదార్థాలకైనా బానిసలు కాకుండా దూరంగా ఉండేలా మానసిక, శారీరక దృఢత్వాన్ని కలిగి ఉండాలని ఆకాంక్షించారు. దేశవ్యాప్తంగా 100 వారాలపాటు నిర్వహించదలచిన 'నషా ముక్త్ యువ ఫర్ వికసిత భారత్ సంకల్ప్ అభియాన్'ను భారీగా హాజరైన యువత సమక్షంలో ఆదివారం ఆయన వర్చువల్‌గా ప్రారంభించారు. మత్తు పదార్థాల రహిత భారత్‌ను సాధించే లక్ష్యంతో ఈ భారీ ప్రచార ఉద్యమానికి శ్రీకారం చుట్టారు. 'యువతే మన దేశ భవిత అని తెలుసుకున్న శత్రు దేశాలు ఉగ్ర వన్నాగాల్లో భాగంగా మన భూభాగాల్లోకి మత్తు పదార్థాలను చేరవేస్తున్నాయి' అని ప్రధాని ఆరోపించారు. మాదక ద్రవ్యాల వ్యసనం నుంచి విముక్తులైన వారిని సమాజం అక్కున చేర్చుకుని గౌరవించాలని సూచించారు. 'సమాజం మద్దతు, యోగ, ధ్యానం, దృఢ చిత్తం, ఆత్మవిశ్వాసం ద్వారా యువత మత్తును జయించవచ్చని మన సంస్కృతి బోధిస్తుంది' అని గుర్తు చేశారు.

ప్రజలందరి బాధ్యత..

'మాదక ద్రవ్య రహిత భారత్' లక్ష్యాన్ని సాధించేందుకు ప్రతి వ్యక్తి, కుటుంబం, సమాజం, దేశం యావత్తూ ప్రతిన బూనాలని ప్రధాని మోదీ పిలుపునిచ్చారు. ఆదివారం నుంచి 100 వారాలపాటు ప్రజలందరినీ భాగస్వాములను చేస్తూ.. ప్రతి ఆదివారం క్రీడలు, వాకథాన్, యోగ సెషన్స్, సాంస్కృతిక ప్రదర్శనలు, జాగృతి ప్రచారాలు, చర్చా వేదికలు, చిత్రలేఖన పోటీలు తదితరాలను నిర్వహిస్తూ దేశవ్యాప్తంగా కార్యక్రమాలు జరుగుతాయని తెలిపారు. 'ఒక వ్యక్తి మాదక ద్రవ్యాలకు బానిసైతే.. అతడి శరీరం అనారోగ్యాల బారినపడటమే కాకుండా తల్లి మోముపై చిరునవ్వును చెరిపేస్తుంది. తండ్రి కలలను చిదిమేస్తుంది. సోదరి ఆశలను బలహీనపరుస్తుంది. సమాజంలో సోదరుడి గౌరవానికి భంగం కలిగిస్తుంది' అని ప్రధాని వివరించారు. కుటుంబంలో ఎవరైనా మాదక ద్రవ్యాల వ్యసనానికి గురైతే సమాజం హేళన చేస్తుందనే భయంతో దాచి పెట్టే యత్నం చేయవద్దని హితవు పలికారు. ఆ వ్యక్తిని మత్తు నుంచి విముక్తుడిని చేయడానికి ప్రయత్నించాలని, వైద్య నిపుణులను సంప్రదించాలని సూచించారు. ఈ కృషిలో యువతకు ప్రభుత్వం అండగా నిలుస్తుందని హామీ ఇచ్చారు. మాదక ద్రవ్య రవాణా, సరఫరాదారులపై కఠిన చర్యలు తీసుకుంటున్న విషయాన్ని ఈ సందర్భంగా గుర్తు చేశారు.

ప్రధాని మోదీ మార్గనిర్దేశంతో 'నషా ముక్త్ భారత్ అభియాన్' 2020లో ప్రారంభమైంది. మాదక ద్రవ్య రహిత సమాజ నిర్మాణంలో ప్రజలను భాగస్వాములను చేస్తూ వివిధ కార్యక్రమాలను రూపొందించినట్లు కేంద్ర క్రీడలు, యువజన వ్యవహారాలశాఖ మంత్రి మన్‌సుఖ్ మాండవీయ తెలిపారు.

19 పుణ్యక్షేత్రాల్లో మద్య నిషేధం: మధ్యప్రదేశ్ సీఎం

'మాదక ద్రవ్య రహిత భారత్' లక్ష్య సాధనలో భాగంగా మధ్యప్రదేశ్‌లో పుణ్యక్షేత్రాలున్న 19 పట్టణాలు, వాటి సమీప పంచాయతీల్లో మద్యం విక్రయాలను నిషేధించినట్లు ముఖ్యమంత్రి మోహన్ యాదవ్ తెలిపారు. ఆ ప్రాంతాల్లో మద్యం దుకాణాలను తొలగించినట్లు తెలిపారు. రహదారుల వెంట ఉండే పొగాకు ఉత్పత్తుల విక్రయ దుకాణాలనూ క్రమంగా తగ్గిస్తున్నట్లు వెల్లడించారు.

అమెరికాలో తెలంగాణకు పెట్టుబడుల పిలుపు: ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క



బాల్టిమోర్ (అమెరికా): అమెరికన్ తెలుగు అసోసియేషన్ (యం) 19వ జాతీయ మహాసభల్లో ముఖ్య అతిథిగా పాల్గొన్న తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, ప్రవాస భారతీయులకు మాతృభూమికి రుణం తీర్చుకునే సమయం వచ్చిందని పిలుపునిచ్చారు.ముఖ్యాంశాలు:తెలంగాణలో పెట్టుబడులు పెట్టండి.. ప్రపంచ అభివృద్ధి చెందిన దేశాలకు పోటీగా తెలంగాణను తీర్చిదిద్దుతున్నామని పేర్కొన్నారు.సింగిల్ విండో విధానం ద్వారా అన్ని అనుమతులను వేగంగా మంజూరు చేసి, ప్రభుత్వం సంపూర్ణ సహకారం అందిస్తుందని హామీ ఇచ్చారు.పరిశ్రమలు, సామాజిక సేవా కార్యక్రమాల్లో ప్రవాస భారతీయులకు ప్రభుత్వం అండగా ఉంటుందని తెలిపారు.2047 నాటికి తెలంగాణను 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దే లక్ష్యంతో ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. మూసీ నది పునరుజ్జీవనం, రీజినల్ రింగ్ రోడ్ (ఖీఖీఖీ), 36 రేడియల్ రోడ్లు, ఫ్యూచర్ సిటీ నిర్మాణం వంటి ప్రతిష్టాత్మక ప్రాజెక్టులను వివరించారు.ప్రతి నియోజకవర్గంలో రూ.200 కోట్లతో 'యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్' ఏర్పాటు చేస్తున్నామని, ఈ కార్యక్రమంలో ప్రవాసులు భాగస్వాములు కావాలని కోరారు.ఎన్ఆర్ఐల సమస్యల పరిష్కారానికి ప్రత్యేక వ్యవస్థఎన్ఆర్ఐలు, వారి కుటుంబ సభ్యులు ఎదుర్కొనే సమస్యల పరిష్కారం కోసం చట్టబద్ధ అధికారాలతో కూడిన ప్రత్యేక వ్యవస్థ ఏర్పాటును ప్రభుత్వం పరిశీలిస్తోందని వెల్లడించారు.తెలంగాణలో జరుగుతున్న ప్రత్యేక ఓటర్ల జాబితా సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమాన్ని వినియోగించుకుని, ప్రపంచంలో ఎక్కడ ఉన్నా ఆన్‌లైన్ ద్వారా ఓటరుగా నమోదు చేసుకోవాలని ప్రవాసులకు విజ్ఞప్తి చేశారు.

పెట్టుబడులకు గమ్యస్థానంగా తెలంగాణను తీర్చిదిద్దుతున్నాం

అమెరికాలో ఐఓసీ ప్రతినిధుల సమావేశంలో ఉప ముఖ్యమంత్రి భట్టి

ఎన్ఆర్ఐలు రాష్ట్రాభివృద్ధిలో భాగస్వాములు కావాలని పిలుపు



హైదరాబాద్: సంక్షేమం, అభివృద్ధిని సమాన ప్రాతిపదికన ముందుకు తీసుకెళుతూ ప్రపంచస్థాయి పెట్టుబడుల కేంద్రంగా తెలంగాణను తీర్చిదిద్దుతున్నామని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క పేర్కొన్నారు. అమెరికా పర్యటనలో భాగంగా ఇండియన్ ఓవర్సీస్ కాంగ్రెస్ (ఐఓసీ) ప్రతినిధుల సమావేశంలో ఆయన ప్రసంగించారు. ఈ సందర్భంగా తెలంగాణ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, భవిష్యత్తు ప్రణాళికలను విదేశీ ప్రతినిధులు, ఎన్ఆర్ఐలకు ఆయన వివరించారు. 'భారత్ ఫ్యూచర్ సిటీ' ఏర్పాటుతో 2047 నాటికి రాష్ట్రాన్ని 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా మార్చడమే లక్ష్యంగా తమ ప్రభుత్వం 'తెలంగాణ రైజింగ్ 2047' ప్రణాళికను అమలు చేస్తోందని తెలిపారు. ప్రతి నియోజకవర్గంలో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్లను నిర్మిస్తున్నామని, దేశంలోనే తొలిసారిగా రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న 27 లక్షల మంది విద్యార్థులకు ఉదయం పూట అల్పాహారం అందిస్తున్నామని వివరించారు. ప్రభుత్వ భూముల ఆక్రమణలకు అడ్డుకట్ట వేసేందుకు 'హైడ్రా' వ్యవస్థను తీసుకొచ్చామని వెల్లడించారు. అమెరికాలో నివసిస్తున్న తెలుగు ఎన్ఆర్ఐలు, పారిశ్రామికవేత్తలు స్వరాష్ట్రంలో పెట్టుబడులు పెట్టడం ద్వారా తెలంగాణ అభివృద్ధి, పునర్నిర్మాణంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.

భారాస పాలనలో ఆర్థిక విధ్వంసం

భారాస పాలనలో రాష్ట్రం ఆర్థిక విధ్వంసానికి గురైందని ఈ సందర్భంగా భట్టి ఆరోపించారు. రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టిన భారాస పాలన కారణంగా..గతంలో ప్రభుత్వ ఉద్యోగులకు ప్రతి నెలా 15, 25 తేదీల వరకు కూడా జీతాలు రాని పరిస్థితి ఉండేదని గుర్తుచేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఆర్థిక క్రమశిక్షణను పాటించడం ద్వారా ఆర్థిక వ్యవస్థను గాడిలో పెట్టామని, ఇప్పుడు ప్రతి నెలా ఒకటో తేదీనే ఉద్యోగుల ఖాతాల్లో వేతనాలు జమ చేస్తున్నామని స్పష్టంచేశారు. సమావేశంలో మంత్రి జూపల్లి కృష్ణారావు, ప్రభుత్వ విప్ అద్దంకి దయాకర్, శాసన సభ్యులు రామ్మోహన్‌రెడ్డి, రాకేష్‌రెడ్డి, కాలే యాదయ్య, దొంతి మాధవరెడ్డి, యెన్నం శ్రీనివాస్ రెడ్డి, విజయ డెయిరీ చైర్మన్ గుత్తా అమిత్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు ఝాన్సీ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

శ్రీ ఉజ్జయిని మహంకాళి ఆలయంలో రంగం కార్యక్రమం అనంతరం మీడియా సమావేశంలో మంత్రి పొన్నం ప్రభాకర్

సికింద్రాబాద్ : సికింద్రాబాద్ శ్రీ ఉజ్జయిని మహంకాళి ఆలయంలో బోనాల ఉత్సవాలు ఘనంగా జరిగాయి అమ్మవారి రంగం కార్యక్రమంలో భవిష్యవాణి తెలిపారు.తెలంగాణ లో మంచి వర్షాలు పడతాయని అమ్మవారు చెప్పారు.రాష్ట్రంలో సమృద్ధి వర్షాలతో పాడి పంటలతో ప్రజలంతా ఆయు ఆరోగ్యాలతో ఉండాలని తెలంగాణ



సాంప్రదాయ ఆచారలతో ఆషాఢ మాస బోనాలకు ప్రభుత్వం తరుపున అన్ని రకాల ఏర్పాట్లు చేయడం జరిగింది.దేవాదాయ శాఖ, రెవెన్యూ అన్ని విభాగాల శాఖలు భక్తులకు అన్ని రకాల సౌకర్యాలు కల్పించడం జరిగిందిప్రభుత్వం ఏర్పాటు చేసిన సౌకర్యాలు ఉచిత బస్సు ప్రయాణం..మంచి సౌకర్యాలతో మూడింతలు భక్తులు వచ్చారు కొంత భక్తులకు ఇబ్బంది కలిగింది.హైదరాబాద్ ప్రజలకు ధన్యవాదాలు.. బోనాల సందర్భంగా లక్షలాది మంది వచ్చిన ట్రాఫిక్ తదితర ఇబ్బందులు కలిగిన సహకరించారురెవెన్యూ, పోలీస్, దేవాదాయ శాఖ, అన్ని విభాగాల సమన్వయం తో బోనాలు సమర్థవంతంగా నిర్వహించడం జరిగిందిదేవాలయాలకు వెళ్లినపుడు దర్శనాలకు గుర్తింపు కార్డు ఇవ్వాలని జోగిని లు కోరారు.జోగిని లకు మున్సిపల్ కోపరేషన్ లో సభ్యులు గా ఇవ్వాలని వారికి కేబినెట్ నిర్ణయించింది వారికి ఉద్యోగాలు ఇస్తున్నాందేవాదాయ శాఖ కమిటీ కి సంబంధించి వారికి గుర్తింపు ఇచ్చే విషయంలో ప్రభుత్వం పరిశీలిస్తుంది.అమ్మవారి విగ్రహ ప్రతిష్టాపన పై దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ ఇక్కడే ఉన్నారు అధికారులతో కలిసి కమిటీ ఏర్పాటు చేసి నివేదిక మీద ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటుంది.

తెలంగాణ పవర్

సంపాదకీయం

మంగళవారం, ఆగస్టు 04, 2026

2 లక్షల కోట్ల దాటేస్తున్న జీఎస్టీ

దేశంలో వస్తు సేవల పన్ను సూళ్లు ఇటీవల రూ. 2 లక్షల కోట్ల మైలురాయిని దాటింది. సాధారణంగా జీఎస్టీ రేట్ల ల్యాండ్‌స్కేప్‌లో సంస్కరణలు , రేట్ల సర్దుబాట్లు చేసిన తర్వాత స్వల్పకాలంలో పన్ను ఆదాయం తగ్గుతుందనే అంచనాలు ఉండేవి. అయితే, అనుకున్నదానికి భిన్నంగా రాబడి ప్రతి నెలా పెరుగుతూ వస్తోంది. కేంద్ర ప్రభుత్వం దీనిని పన్ను వ్యవస్థలో పారదర్శకత, ఆర్థిక వ్యవస్థ బలోపేతానికి నిదర్శనంగా చూపుతున్నప్పటికీ.. నాణేనికి మరోవైపు ఉన్న పన్ను రాబడి స్వభావాన్ని లోతుగా విశ్లేషించాల్సిన అవసరం ఉంది.ఆర్థిక సూత్రాల ప్రకారం, జీఎస్టీ అనేది అడ్ వలోరమ్ పన్ను. అంటే, ఇది ఒక వస్తువు లేదా సేవ తుది విక్రయ ధరపై శాతంగా లెక్కిస్తారు. అంటే ఓ వస్తువు ధర వంద రుపాయలు అయితే దానిపై ట్యాక్స్ 18 శాతం అయితే .. పద్దెనిమిది రూపాయల ట్యాక్స్ కట్టాలి. మార్కెట్‌లో వస్తువుల ధరలు పెరిగినప్పుడు పన్ను శాతం మారకపోయినప్పటికీ, ప్రభుత్వానికి వచే పన్ను మొత్తం ఆటోమేటిక్‌గా పెరుగుతుంది. ఉదాహరణకు, రూ. 100 విలువైన వస్తువుపై 18% జీఎస్టీ పడితే ప్రభుత్వానికి రూ. 18 వస్తుంది. కానీ ద్రవ్యోల్బణం వల్ల అదే వస్తువు ధర రూ. 150కి పెరిగితే, అదే 18% చొప్పున ప్రభుత్వానికి రూ. 27 పన్ను సమకూరుతుంది. అంటే వ్యాపారం లేదా వస్తువుల వినియోగ పరిమాణం పెరగకపోయినా, కేవలం ధరల పెరుగుదల వల్ల కూడా పన్ను వసూళు గణనీయంగా పెరుగుతాయి.ఇటీవలి కాలంలో అంతర్జాతీయంగా అమెరికా అధ్యక్షుడిగా డొనాల్డ్ ట్రంప్ అనుసరించిన సంరక్షణాత్మక వాణిజ్య విధానాలు, సుంకాల యుద్ధాలు, గ్లోబల్ సప్లై చైన్ సమస్యల వల్ల అంతర్జాతీయ మార్కెట్లో చమురు, సరుకుల ధరలు విపరీతంగా పెరిగాయి. దీని ప్రభావం భారతీయ మార్కెట్‌పై కూడా పడి నిత్యావసరాలు, ఎలక్ట్రానిక్స్, ముడిసరుకుల ధరలు పెరగడానికి దారితీసింది. ఆసియా, ఐరోపా మార్కెట్లలో రేగన భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతలు వ్యాపార వ్యయాన్ని పెంచడంతో.. ఆ భారం అంతిమంగా వినియోగదారుడిపై పడింది. ధరలు పెరగడం వల్ల ప్రజల జేబుల నుంచి ఎక్కువ సొమ్ము పన్నుల రూపంలో ప్రభుత్వ ఖజానాకు చేరుతోంది.కేవలం రూ. 2 లక్షల కోట్ల జీఎస్టీ రికార్డు కలెక్షన్లను మాత్రమే చూసి దేశంలో ప్రగతి ఉప్పొంగిపోతోందని తీర్మానించడం సమగ్రమైన విశ్లేషణ కాదు. ఈ రాబడిలో ఎంత భాగం నిజమైన ఆర్థిక వృద్ధి ద్వారా వచ్చింది, ఎంత భాగం ద్రవ్యోల్బణం వల్ల పెరిగిందో వేరు చేసి చూడాలి. ఒకవైపు ధరల భారంతో సామాన్య ప్రజల కొనుగోలు శక్తిపై ప్రభావం పడుతుంటే, మరోవైపు అదే ధరల పెరుగుదల ప్రభుత్వానికి రికార్డు రాబడిని తెచ్చిపెడుతోంది. జూలై నెలకు సంబంధించి రీఫండ్‌లు కూడా 13.1 శాతం పెరిగి, రూ.29,968 కోట్లకు చేరాయి. విదేశీ దిగుమతుల ద్వారా జీఎస్టీ రెవెన్యూ 28.8 శాతం పెరిగింది. వరుసగా జీఎస్టీ వసూళ్లు పెరుగుతుండటం దేశ ఆర్థిక వ్యవస్థ వృద్ధికి సంకేతం అని నిపుణులు అంటున్నారు. జీఎస్టీ వసూళ్లలో హరియాణా అత్యధిక వృద్ధి సాధించింది. అదే సమయంలో గుజరాత్ రెండో స్థానంలో, తెలంగాణ కూడా భారీ వృద్ధి (19 శాతం) నమోదు చేసింది. మరోవైపు ఫిక్స్‌డ్ డిపాజిట్ రేట్లపై ఆర్బీఐ అక్టోబర్ 1 నుంచి కొత్త రూల్స్ అమలు చేయనున్నట్లు చెప్పింది.దీనిప్రకారం.. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (కమర్షియల్ బ్యాంక్స్–ఇంటరెస్ట్ రేట్ ఆన్ డిపాజిట్స్) సెకండ్ అమెండ్‌మెంట్ డైరెక్షన్స్, 2026 ప్రకారం కీలక ఆదేశాలు జారీ చేసింది. ఏదైనా ఒక రోజున కస్టమర్లు డిపాజిట్ చేసే మొత్తాలకు, ఒక అమౌంట్‌కు అన్ని బ్రాంచులలో ఒకే వడ్డీ రేటు చెల్లించాలని ఆదేశించింది. బల్క్ డిపాజిట్లతోపాటు అన్ని రకాల డిపాజిట్లపై వేర్వేరు బ్రాంచుల్లో అయినా సరే ఒక అమౌంట్‌కు, ఒకే రకమైన వడ్డీ చెల్లించాలని, ఈ విషయంలో వివక్ష ఉండకూడదని కూడా ఆర్బీఐ ఆదేశించిందిపన్ను సంస్కరణలతో పాటు పన్ను నిఘా పెరగడం సానుకూలాంశమే అయినప్పటికీ, ద్రవ్యోల్బణ ఒత్తిళ్ల వల్ల పెరుగుతున్న పన్ను భారం నుంచి సామాన్యుడికి ఉపశమనం కలిగించే చర్యలపై దృష్టి సారించడమే నిజమైన ఆర్థిక నిర్వహణ అవుతుంది

- ఎడిటర్

హైదరాబాద్, ఆగస్టు 2: ఉర్దూ పాత్రికేయుల సమస్యల పరిష్కారం, ఉర్దూ జర్నలిజం అభివృద్ధి తెలంగాణ ప్రభుత్వ ప్రాధాన్యతల్లో ఒకటని రాష్ట్ర మైనారిటీల సంక్షేమ శాఖ మంత్రి మహ్మద్ అజారుద్దీన్ తెలిపారు.

ఉర్దూ భాష అభివృద్ధికి సంబంధించిన లోపాలను ముఖ్యమంత్రి మరియు సంబంధిత శాఖలతో చర్చించి పరిష్కరిస్తామని ఆయన హామీ ఇచ్చారు.

నాంపల్లిలోని తెలంగాణ మీడియా అకాడమీ ఆడిటోరియంలో తెలంగాణ ఉర్దూ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (ఏఖఔజెజీఖీ) ఆధ్వర్యంలో నిర్వహించిన 10వ వార్షికోత్సవం మరియు వార్షిక అవార్డుల ప్రదానోత్సవంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు.

పాత్రికేయ వృత్తి అత్యంత గౌరవప్రదమైనదని, సమాజంలో పాత్రికేయులకు ప్రత్యేక స్థానం ఉందని మంత్రి అన్నారు. ప్రభుత్వంపై నిర్మాణాత్మక విమర్శలు మంచి పాలనకు, ప్రజాసేవ మెరుగుపడేందుకు దోహదపడతాయని పేర్కొన్నారు.

టీయూడబ్ల్యూజేఎఫ్ అధ్యక్షుడు ఎం.ఏ. మజీద్, ప్రధాన కార్యదర్శి సయ్యద్ ఘౌస్ మొహియుద్దీన్ పాత్రికేయుల సమస్యలను నిరంతరం ప్రభుత్వ దృష్టికి తీసుకువస్తున్నందుకు అభినందించారు. అవార్డు గ్రహీతలకు శుభాకాంక్షలు తెలుపుతూ, రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో అవసరమైన చోట ఉర్దూ పేరుపలకలు ఏర్పాటు చేయడానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

ఉర్దూ పరిరక్షణకు ప్రజలు, పాత్రికేయులు ముందుకు రావాలి -- మహ్మద్ అలీ షబ్బీర్

ప్రభుత్వ సలహాదారు మహ్మద్ అలీ షబ్బీర్ మాట్లాడుతూ, తాను 31 ఏళ్ల వయస్సులోనే మంత్రిగా బాధ్యతలు చేపట్టిన విషయాన్ని గుర్తుచేసుకున్నారు. స్వాతంత్ర్యానికి ముందు ఉస్మానియా విశ్వవిద్యాలయంలో ఉర్దూ మాధ్యమంలోనే ఉన్నత విద్యాభ్యాసం జరిగేదని, మాజీ ముఖ్యమంత్రి ఎం. చెన్నారెడ్డి వంటి ప్రముఖులు కూడా ఉర్దూ మాధ్యమంలోనే విద్యను అభ్యసించారని పేర్కొన్నారు.

కొన్ని ప్రభుత్వ సంస్థల్లో ఉర్దూ నిర్లక్ష్యానికి గురవుతోందని ఆవేదన వ్యక్తం చేస్తూ, ప్రజలు మరియు పాత్రికేయులు కేవలం విమర్శలు చేయకుండా సంబంధిత అధికారులకు లిఖితపూర్వకంగా ఫిర్యాదులు అందించాలని సూచించారు. స్పందించని అధికారులపై ప్రభుత్వం చర్యలు తీసుకునే అవకాశం



ఉంటుందని తెలిపారు.

ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (ూ×=) గడువు పొడిగింపును స్వాగతించిన ఆయన, రేషన్ కార్డు కలిగిన అర్హులకు శాశ్వత నివాస ధ్రువీకరణ పత్రాలు జారీ చేయాలన్న రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయాన్ని అభినందించారు. వివాహ సమయంలో వధువు పేరు ఆధార్ లేదా విద్యా ధ్రువపత్రాల్లో ఉన్న పేరుతో భిన్నంగా నికాహ్‌నామాలో మార్చవద్దని, అలా చేస్తే భవిష్యత్తులో న్యాయపరమైన మరియు పరిపాలనా సమస్యలు తలెత్తే అవకాశముందని సూచించారు.

టీయూడబ్ల్యూజేఎఫ్ సేవలను కొనియాడిన మజీద్

టీయూడబ్ల్యూజేఎఫ్ అధ్యక్షుడు ఎం.ఏ. మజీద్ మాట్లాడుతూ, ఉర్దూ పాత్రికేయుల సంక్షేమం, వారి సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లడం, ఉర్దూ మాట్లాడే సమాజంలో ఐక్యత పెంపొందించడం లక్ష్యంగా ఫెడరేషన్ పనిచేస్తోందన్నారు. అవార్డు గ్రహీతలను స్వతంత్ర కమిటీ పారదర్శకంగా ఎంపిక చేస్తుందని తెలిపారు.

తెలంగాణ మీడియా అకాడమీ ప్రముఖ పాత్రికేయులు అబిద్ అలీ ఖాన్, నసీమ్ ఆరిఫీలపై మోనోగ్రాఫ్‌లు ప్రచురించడం ఉర్దూ జర్నలిజం వారసత్వాన్ని కాపాడే గొప్ప కార్యక్రమమని కొనియాడారు.

అవార్డులు, సన్మానాలు

నవీద్ బిలాల్, హాఫిజ్ ఎం. ఖయ్యూమ్, ఇమ్తియాజ్ ఖాన్, అష్ఫల్ ఖాన్, ఎజాజ్ అహ్మద్ ఖాన్, అబ్దుల్ అహద్ సిద్ధిఖీ, ఆయేషా బతూల్లకు ప్రశంసాపత్రాలు, శాలువాలు, జ్ఞాపికలు, ఒక్కొక్కరికి ?10,000 నగదు బహుమతి అందజేశారు.

అలాగే సీనియర్ మీడియా ప్రముఖులు అజీజ్ అహ్మద్, ఉమర్ దరాజ్ ఖాన్, డా. ఫజల్ హుస్సేన్ పర్వేజ్, అమర్ దేవులపల్లి, మస్కీన్ అహ్మద్లను వారి విశిష్ట సేవలకు సన్మానించారు.

సీనియర్ పాత్రికేయుడు ఉస్మాన్ రషీద్ మంత్రి మహ్మద్ అజారుద్దీన్, ప్రభుత్వ సలహాదారు మహ్మద్ అలీ షబ్బీర్‌లను ఘనంగా సత్కరించారు.

టీయూడబ్ల్యూజేఎఫ్ ఉపాధ్యక్షుడు జిలానీ మాట్లాడుతూ, ఉర్దూ భాష అన్ని వర్గాల ప్రజలదేనని, ఉర్దూ అభివృద్ధికి ముస్లిమేతరులూ విశేష కృషి చేశారని అన్నారు.

సీనియర్ పాత్రికేయుడు అమర్ దేవులపల్లి ఉర్దూ భాషపై తనకున్న అభిమానాన్ని వ్యక్తం చేస్తూ, తన తండ్రి తరచూ మిర్జా గాలిబ్ కవిత్వాన్ని ఆలపించేవారని గుర్తుచేశారు.

వెటరన్ జర్నలిస్టు మస్కీన్ అహ్మద్ ప్రభుత్వ కార్యాలయాలతో పాటు రాష్ట్ర రవాణా సంస్థ బస్సులపై కూడా ఉర్దూ పేరుపలకలు ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.

కార్యక్రమాన్ని సాజిదా బేగం (సనా) నిర్వహించారు. మహ్మద్ అమ్జద్ అలీ పవిత్ర ఖురాన్ పారాయణం చేయగా, షేక్ రఫియుద్దీన్ ఆసిఫ్ హమ్ద్, నాత్ ఆలపించారు. చివరగా అబ్దుల్ ముక్తదీర్ షర్ఫీ ప్రార్థనతో కార్యక్రమం ముగిసింది.

హైదరాబాద్‌తో పాటు రాష్ట్రంలోని పలు జిల్లాల నుండి పెద్ద సంఖ్యలో పాత్రికేయులు, సంపాదకులు, రచయితలు, మీడియా ప్రతినిధులు హాజరయ్యారు. ఉర్దూ పాత్రికేయుల సంక్షేమం, ఉర్దూ భాష అభివృద్ధి, మీడియా మరియు ప్రభుత్వ మధ్య సమన్వయాన్ని మరింత బలోపేతం చేయడానికి టీయూడబ్ల్యూజేఎఫ్ నిరంతరం కృషి చేస్తుందని నిర్వాహకులు తెలిపారు.

ఈ కార్యక్రమానికి తెలంగాణ మైనారిటీస్ రెసిడెన్షియల్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్ సొసైటీ (ఏవీ=జుూా) వైస్ చైర్మన్ మరియు అధ్యక్షుడు మహ్మద్ ఫహీముద్దీన్ ఖురేషి, తెలంగాణ ఉర్దూ అకాడమీ అసిస్టెంట్ డైరెక్టర్ వి. కృష్ణ తదితర ప్రముఖులు హాజరై కార్యక్రమాన్ని గౌరవప్రదంగా అలంకరించారు.

నేతన్నల ఇన్ స్టా బాట

న్యూఢిల్లీ, ఆగస్టు 3, (న్యూస్ పల్స్)దేశ రాజకీయాల్లో ఇప్పుడు గాలి మారింది. ఒకప్పుడు ప్రెస్ మీట్లు, కరపత్రాలతో సాగిన రాజకీయం.. ఆ తర్వాత ఫేస్‌బుక్ కథనాలు, ఎక్స్ వార్లకు మారింది. కానీ ఇప్పుడు ఆ పాత వేదికలన్నీ బామ్మల కాలం నాటి ముచ్చట్లుగా మారిపోయాయి. పొలిటికల్ లీడర్లంతా ఇప్పుడు హుటాహుటిన ఇన్‌స్టాగ్రామ్ బాట పడుతున్నారు. కారణం ఒక్కటే.. ఓటర్లలో నిశ్శబ్దంగా పెద్ద శక్తులుగా మారుతున్న జెన్ జీ ఎక్స్ ను సమాచారం తెలుసుకోవడానికి వాడుకుంటున్నారు. ఫేస్‌బుక్‌కు అసలు గుడ్ బై చెప్పేశారు. వారు రోజంతా పడికాపులు కాసేది కేవలం ఇన్‌స్టా రీల్స్, షార్ట్స్ లోనే. అందుకే ఇప్పుడు రాజకీయం నడవాలంటే కుడిచేతి బొటనవేలితో స్వైప్ చేసే రీల్స్ పవర్ కావాల్సిందేనని నేతలు డిసైడ్ అయ్యారు.విషయం ఎంత తీవ్రంగా ఉందంటే.. ఏకంగా ప్రధాని నరేంద్ర మోదీ కూడా జెన్ జీ భాషలోనే సంభాషించడానికి ఇన్‌స్టా వేదికగా ఫ్రంట్–కెమెరా సెల్ఫీ వీడియోలు , రీల్స్ పోస్ట్ చేయడం మొదలుపెట్టారు. 10.5 కోట్లకు పైగా ఫాలోవర్లతో డిజిటల్ స్పేస్‌లో ట్రెండ్ సెట్ చేస్తున్న ప్రధాని నుంచి మొదలుకొని, స్థానిక వార్డు మెంబర్ దాకా అందరూ ఇన్‌స్టా అల్గారిథమ్‌ను ప్రసన్నం చేసుకునే పనిలో పడ్డారు. ట్విట్టర్ అనేది కేవలం ప్రెస్ రిలీజ్ పోస్ట్ చేసుకునే ఆఫీస్ బోర్డుగా మారిపోగా.. ప్రచారాన్ని, వ్యక్తిత్వాన్ని వైరల్ చేసుకోవడానికి ఇన్‌స్టాగ్రామ్ ఒకే ఒక్క అస్త్రంగా మారింది. యువతను ఆకట్టుకోవాలంటే వారి మైండ్ సెట్‌కు తగ్గట్టుగా కంటెంట్ ఇవ్వాలనే ఉద్దేశంతో పొలిటికల్ వార్ రూమ్‌లు కూడా ఇప్పుడు పిఆర్ ఏజెన్సీలతో రీల్స్ ప్రాజెక్టులు డిజైన్ చేయిస్తున్నాయి.దశాబ్దాలుగా పొడుగాటి పంచెలు, మైకులు పట్టుకుని ఐదు పేజీల మైక్ ఉపన్యాసాలు దంచేసే పాతతరం రాజకీయ నేతలకు.. ఈ 15 సెకన్ల రీల్స్ లాజిక్ అర్థం కాక చమటలు పడుతున్నాయి. జెన్ జీని మెప్పించడం కోసం కెమెరా ముందుకొచ్చి నిలబడటం, కుర్రాళ్లతో కలిసి ట్రెండింగ్ ఆడియోలకు హావభావాలు ఇవ్వడం, నేరుగా ఫోన్ వంక చూస్తూ హేయ్ గైస్ " అని పలకరించడం.. పాపం మన పొలిటీషియన్లకు పెద్ద అగ్నిపరీక్షలా మారింది. సెల్ఫీ యాంగిల్ సరిగ్గా కుదరక, మాట్లాడే స్టైల్ మోతాదు మించడంతో అనేక మంది నేతల ప్రయోగాలు మిమార్స్ కి కడువుబ్బ నవ్వించే డైలీ కంటెంట్‌గా మారిపోతున్నాయి.మరోవైపు ఇన్‌స్టాగ్రామ్ అల్గారిథమ్ చాలా విచిత్రమైనది. అక్కడ గంభీరమైన రాజకీయ ప్రసంగాలు చెల్లవు. జెన్ జీకి నచ్చే సరదా స్లాంగ్ , పాప్ కల్చర్ ట్రెండ్స్, కట్–షార్ట్ ఎడిటింగ్ లేకపోతే ఆ రీల్‌ను క్షణాల్లో పైకి నెట్టేస్తారు. దీంతో పొలిటికల్ పార్టీల సోషల్ మీడియా వింగ్స్.. తమ లీడర్లను ఇన్‌ఫ్లుయెన్సర్లు గా మార్చేందుకు తంటాలు పడుతున్నాయి. ఏ నాయకుడు ఏ బ్రాండ్ టీషర్ట్ వేసుకున్నారు, ఏ కాఫీ షాప్‌లో కూర్చున్నారు, యువతతో కలిసి ఎలాంటి ఫన్నీ కౌంటర్లు వేశారనే కట్–షాట్స్ కోసం ఏకంగా కెమెరా టీమ్‌లను వెంటబెట్టుకుని తిరుగుతున్నారు. నాన్–స్టాప్ పొలిటికల్ పోరాటాల కంటే రీల్స్‌కు వచ్చే లైకులు, కామెంట్లు,

షేర్లే ఇప్పుడు నాయకుల పవర్‌ను కొలిచే కొలమానంగా మారాయి.ఓటు బ్యాంకు కోసం లీడర్లు పడే తిప్పలు ఇప్పుడు కేవలం వీధుల్లో పాదయాత్రలకే పరిమితం కాలేదు.. ఇన్‌స్టా స్క్రీన్ల పైకి చేరాయి. జెన్ జీ ఓటర్లను ఆకట్టుకోవడానికి అలవాటు లేని పనులు చేస్తూ, కుర్రాళ్ల ట్రెండ్స్‌ను అనుకరిస్తూ రాజకీయ నాయకులు పడుతున్న ఆర్గానిక్ అవస్థలు సామాజిక మాధ్యమాల్లో రక్తికట్టిస్తున్నాయి. ఎంత కష్టమొచ్చినా సరే.. ట్రెండింగ్ లో లేకపోతే రాజకీయంలో ఉనికికే ప్రమాదమని గుర్తించిన నేతలు, అలవాటు లేని ఈ ఇన్‌స్టా దారిలో కిందామీదా పడుతూ పయనించక తప్పడం లేదు!

నార్తర్న్ ఆర్క్ క్యాపిటల్‌కు అత్యుత్తమ త్రైమాసిక ఫలితాలు

హైదరాబాద్, ఆగస్టు 3, 2026: నార్తర్న్ ఆర్క్ క్యాపిటల్ లిమిటెడ్ 2026 – 27 ఆర్థిక సంవత్సరం తొలి త్రైమాసికంలో చరిత్రలోనే అత్యుత్తమ పని తీరును నమోదు చేసింది. నికర లాభం 41 శాతం పెరిగి రూ.114 కోట్లకు చేరింది. నికర వడ్డీ ఆదాయం 32 శాతం వృద్ధితో రూ.394 కోట్లుగా నమోదైంది. లెండింగ్ ఆస్తుల నిర్వహణ రూ.16,855 కోట్లకు చేరింది. స్థూల నిరర్థక ఆస్తుల నిష్పత్తి ఒక శాతానికి తగ్గడం సంస్థ ఆస్తుల నాణ్యత మరింత మెరుగుపడినట్లు వెల్లడించింది. క్యాపిటల్ అడిక్వసీ రేషియో 22.7 శాతంగా ఉంది. ఐసీఆర్ఏ నుంచి అత్యున్నత 'అవుట్‌స్టాండింగ్' ఈఎస్జీ ఇంపాక్ట్ రేటింగ్ కూడా లభించింది. ప్రీ–ప్రొవిజన్ ఆపరేటింగ్ ప్రాఫిట్ 27 శాతం పెరిగి రూ.263 కోట్లకు చేరింది. ఈ సందర్భంగా నార్తర్న్ ఆర్క్ క్యాపిటల్ మేనేజింగ్ డైరెక్టర్, సీఈఓ అశిష్ మెహ్రోత్రా మాట్లాడుతూ ఈ ఫలితాలతో ఆర్థిక సంవత్సరాన్ని బలంగా ప్రారంభించామని తెలిపారు. దీర్ఘకాలిక వ్యూహాన్ని క్రమశిక్షణతో అమలు చేస్తూ వృద్ధి దిశగా ముందుకు సాగుతున్నామన్నారు. విస్తృతమైన, విభిన్నమైన రిటైల్ రుణాల పోర్ట్‌ఫోలియో నిర్మాణంపైనే ప్రధానంగా మా దృష్టి ఉందన్నారు. ఈ త్రైమాసికంలో మా డైరెక్ట్–టు–కస్టమర్ రుణాల పోర్ట్‌ఫోలియో రూ.10,000 కోట్ల మైలురాయిని దాటిందన్నారు. ఇదే సమయంలో మా ఆస్తుల నాణ్యత కూడా మరింత మెరుగుపడిందన్నారు. స్థూల నిరర్థక ఆస్తుల నిష్పత్తి 20 బేసిస్ పాయింట్లు తగ్గి 1.0 శాతానికి చేరగా, క్రెడిట్ కాస్ట్ 2.6 శాతంగా నమోదైందన్నారు. ఇది మేము నిర్దేశించుకున్న 2.7–2.8 శాతం లక్ష్య పరిధిలోనే ఉందన్నారు. ఐసీఆర్ఏ నుంచి 81 స్కోర్‌తో పరిశ్రమలోనే అత్యున్నత 'అవుట్‌స్టాండింగ్' ఈఎస్జీ ఇంపాక్ట్ రేటింగ్ సాధించడం, బాధ్యతాయుతమైన, స్థిరమైన అభివృద్ధి పట్ల మా నిబద్ధతకు నిదర్శనమన్నారు. పశ్చిమ ఆసియాలోని భౌగోళిక–రాజకీయ పరిణామాలు, ఎల్–నినో ప్రభావంతో రుతుపవనాలపై పడే ప్రభావం వంటి బాహ్య సవాళ్లను నిశితంగా గమనిస్తున్నామని పేర్కొన్నారు. అయినా, మా విభిన్న వ్యాపార నమూనా, సమతుల్య రిస్క్ నిర్వహణ, క్రమబద్ధమైన అమలు విధానంతో ఈ సవాళ్లను సమర్థంగా ఎదుర్కొనే స్థితిలో నార్తర్న్ ఆర్క్ ఉందన్నారు.

లెండింగ్ అసెట్స్ అండర్ మేనేజ్‌మెంట్ 26 శాతం వృద్ధితో రూ.16,855 కోట్లకు చేరింది. స్థూల నిరర్థక ఆస్తుల నిష్పత్తి 20 బేసిస్ పాయింట్లు తగ్గి 1.0 శాతానికి చేరింది. నికర నిరర్థక ఆస్తుల నిష్పత్తి 15 బేసిస్ పాయింట్లు తగ్గి 0.5 శాతం మెరుగుపడింది. 2026 జూన్ 30 నాటికి క్యాపిటల్ అడిక్వసీ రేషియో 22.7 శాతంగా నమోదైంది. రెండు డెట్ ఫండ్లకు సెబీ నుంచి అనుమతులు లభించాయి. ఐసీఆర్ఏ నుంచి 81/100 స్కోర్‌తో అత్యున్నత 'అవుట్‌స్టాండింగ్' ఈఎస్జీ ఇంపాక్ట్ రేటింగ్ లభించింది. లెండింగ్ ఏయూఎం 26 శాతం పెరిగి రూ.16,855 కోట్లకు చేరింది. డైరెక్ట్ టు కస్టమర్ రుణాల ఏయూఎం 51 శాతం వృద్ధితో రూ.10,766 కోట్లకు చేరగా, మొత్తం ఏయూఎంలో డీ2సీ వాటా 64 శాతానికి పెరిగింది. పనితీరు కనబరిచే క్రెడిట్ ఫండ్ ఏయూఎం రూ.2,988 కోట్లుగా నమోదైంది. క్యూ1ఫైనాన్సియల్ ఇయర్ 27లో స్థూల లావాదేవీల విలువ రూ.8,595 కోట్లుగా ఉంది. నికర వడ్డీ ఆదాయం 32 శాతం పెరిగి రూ.394 కోట్లకు చేరింది. ఫీజులు, ఇతర ఆదాయం రూ.22 కోట్లుగా నమోదైంది. నిర్వహణ వ్యయాల నిష్పత్తి 3.6 శాతం వద్ద స్థిరంగా కొనసాగింది. పీపీఓపీ 27 శాతం పెరిగి రూ.263 కోట్లకు చేరింది. క్రెడిట్ కాస్ట్ 44 బేసిస్ పాయింట్లు తగ్గి 2.6 శాతం నమోదైంది. పన్ను అనంతర లాభం 41 శాతం పెరిగి రూ.114 కోట్లకు చేరింది. రిటర్న్ ఆన్ అసెట్స్ 29 బేసిస్ పాయింట్లు పెరిగి 2.7 శాతం నమోదైంది. రిటర్న్ ఆన్ ఈక్విటీ 220 బేసిస్ పాయింట్లు పెరిగి 11.5 శాతానికి చేరింది. స్థూల ఎన్పీఏ నిష్పత్తి 20 బేసిస్ పాయింట్లు తగ్గి 1.0 శాతానికి మెరుగుపడింది.

కాళేశ్వరం భూ గర్భంలో సమస్యలు

కరీంనగర్, ఆగస్టు 3, (న్యూస్ పల్స్)తెలంగాణలో రాజకీయంగా వివాదాస్పద అంశాల్లో ప్రతిష్టాత్మక కాళేశ్వరం ప్రాజెక్ట్ అతిముఖ్యమైనది. భారీ ఖర్చుతో నిర్మించిన ప్రాజెక్టుపై బీఆర్ఎస్, కాంగ్రెస్ నేతల మధ్య మూడేళ్ల నుంచి మాటల యుద్ధం కొనసాగుతోంది. ఈ క్రమంలో కాళేశ్వరం ఎత్తిపోతల పథకానికి సంబంధించి మరో కీలక విషయం బయటపడింది. ఈ ప్రాజెక్టులో భాగంగా నిర్మించిన మేడిగడ్డ, అన్నారం, మరియు సుందిళ్ల బ్యారేజీల దిగువన భూగర్భంలో అనేక సాంకేతిక లోపాలు ఉన్నట్లు గ్రౌండ్ పెనట్రేటింగ్ రాడార్ పరీక్షలలో తేలింది. బ్యారేజీల కొన్ని వెంట్స్ (నీరు ప్రవహించే మార్గాలు) కింద ఖాళీ ప్రదేశాలు ఏర్పడి నీరు చేరడం (కేవిటీస్), పెద్ద పరిమాణంలో బోల్డర్లు, దెబ్బతిన్న రాతి పొరలు, రాళ్ల దిగువ భాగాన వూడిక పేరుకుపోవడం వంటి సమస్యలు ఉన్నట్లు గుర్తించారు. ఈ జియోఫిజికల్ పరిశీలనల ఆధారంగా పుణెలోని ప్రసిద్ధ కేంద్ర జల, విద్యుత్తు పరిశోధనా సంస్థ డైరెక్టరు సెల్వబాలన్ ఒక సమగ్ర నివేదికను తెలంగాణ నీటిపారుదల శాఖకు పంపారు. 3 బ్యారేజీల దిగువన సుమారు 30 మీటర్ల లోతు వరకు భూగర్భంలో ఉన్న పరిస్థితులు, సీపేజీ మార్గాలు, అనామలీస్ (భిన్నమైన పరిస్థితులు)ను అధ్యయనం చేయడానికి ఈ అధునాతన జీపీఆర్ పరీక్షలను సీడబ్ల్యూపీఆర్ఎస్ నిర్వహించింది. ఈ అధ్యయనంలో భాగముగా మూడు బ్యారేజీల్లోని మొత్తం 225 వెంట్లకు గాను 217 వెంట్స్ వద్ద క్షేత్రస్థాయి అధ్యయనాలు జరిగాయి. ఈ నివేదికలోని వివరాల ప్రకారం, మేడిగడ్డ బ్యారేజీలోని 7 వెంట్స్ దిగువన అత్యంత తీవ్రమైన అనామలీస్ నమోదయ్యాయి. కీలకమైన మేడిగడ్డలోని 7వ బ్లాక్‌కు చెందిన 17, 18, 19, 20, 21 వెంట్లలోనూ, 8వ బ్లాక్‌లోని 7వ వెంట్‌లోనూ, 5వ బ్లాక్‌లోని 35వ వెంట్‌లోనూ ఈ భూగర్భ లోపాలను గుర్తించినట్లు నివేదికలో తెలిపారు. ఇదే ప్రాజెక్టులోని అన్నారం బ్యారేజీలోని 5వ బ్లాక్‌లో ఉన్న 47వ వెంట్ ఎగువ భాగంలోనూ, సుందిళ్ల బ్యారేజీలో 25, 31, మరియు 53వ వెంట్స్ వద్ద ఎగువ, దిగువ ప్రాంతాలలో సమస్యలు ఉన్నట్లు తేలింది. ఈ 3 బ్యారేజీలలో కలిపి మొత్తం 11 వెంట్స్ కింద మాత్రమే ఎలాంటి సమస్యలు లేదా అనామలీస్ లేవని, మిగతా వాటిలో చిన్న సమస్యలు ఉన్నాయని నివేదికలో వెల్లడించినట్లు సమాచారం.

రంగనాథ్‌ని తప్పిస్తారా !



హైదరాబాద్, ఆగస్టు 3, (న్యూస్ పల్స్)హైదరాబాద్‌లో చెరువులు, ప్రభుత్వ భూముల ఆక్రమణల తొలగింపు లక్ష్యంగా ఏర్పాటైన హైడ్రా చుట్టూ న్యాయపరమైన ముళ్లకంప అల్లుకుంటోంది. కేవలం ఒక్క రోజు వ్యవధిలోనే లేదా ఒకరి తర్వాత ఒకరుగా ఏకంగా ముగ్గురు హైకోర్టు న్యాయమూర్తులు ఈ ఏజెన్సీ తీరుపై, దాని అధిపతి ఐపీఎస్ అధికారి ఎ.వి. రంగనాథ్ వైఖరిపై తీవ్రస్థాయిలో అభ్యంతరం వ్యక్తం చేయడం రాష్ట్రంలో సంచలనం సృష్టిస్తోంది. బుల్డోజర్ సంస్కృతి, ముందస్తు నోటీసులు ఇవ్వకుండా కూల్చివేతలకు దిగడం, కోర్టు ఆదేశాలను బేఖాతరు చేయడం వంటి చర్యలపై న్యాయస్థానం చేసిన ఘాటు వ్యాఖ్యలు హైడ్రా భవిష్యత్తును ప్రశ్నార్థకంలోకి నెట్టాయి.లోతుకుంట భూ వివాదానికి సంబంధించిన కోర్టు ధిక్కరణ కేసులో రంగనాథ్‌ను వెంటనే పదవి నుంచి తప్పించాలని ప్రభుత్వాన్ని హైకోర్టు సింగిల్ బెంచ్ ఆదేశించినంది. హైడ్రాను పౌరాణిక రాక్షస మృగంతో పోల్చిన న్యాయమూర్తి, తమను తాము సూపర్ కాప్స్ గా భావించుకోవడం చెల్లదని స్పష్టం చేశారు. కేవలం ఈ ఒక్క బెంచ్ మాత్రమే కాకుండా, ఇతర న్యాయమూర్తులు కూడా వేర్వేరు పిటిషన్లపై విచారణ సందర్భంగా నోటీసులు ఇవ్వకుండా చేపడుతున్న ఆకస్మిక చర్యలను, విచారణాధికారాల అతిక్రమణను తీవ్రంగా తప్పుబట్టారు. స్వయంగా కమిషనర్ రంగనాథ్ దాదాపు 62 కోర్టు ధిక్కరణ కేసుల్లో నిందితుడిగా ఉండటం న్యాయవ్యవస్థ తీవ్రంగా పరిగణించిన అంశంగా మారింది.హైడ్రా చేపట్టిన ఆక్రమణల తొలగింపు కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన డ్రీమ్ ప్రాజెక్టుగా, బ్రాండ్ హైదరాబాద్ పునరుద్ధరణగా ప్రచారం చేసుకున్నారు. ప్రారంభంలో ప్రజల నుంచి, పర్యావరణ వేత్తల నుంచి పెద్ద ఎత్తున మద్దతు లభించినప్పటికీ, రోజువారీ కార్యకలాపాల్లో చట్టబద్ధమైన ప్రక్రియను పాటించకపోవడమే ప్రస్తుతం ఏజెన్సీకి గొడ్డలిపెట్టుగా మారింది. ప్రతిపక్షాల విమర్శల కంటే కూడా, న్యాయస్థానాలు వరుసగా ఇస్తున్న ప్రతికూల తీర్పులు, వ్యాఖ్యలు రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి రాజకీయంగా, పాలనాపరంగా పెద్ద సవాలుగా పరిణమించాయిహైకోర్టు ఏకంగా సీఎస్‌ను ఉద్దేశించి న్యాయసమ్మతమైన ఆదేశాలను గౌరవించే అధికారిని నియమించండి అని స్పష్టమైన సూచన చేయడంతో ఇప్పుడు బంతి రేవంత్ రెడ్డి కోర్టులోకి చేరింది. కోర్టు ఆదేశాలను బేఖాతరు చేసి రంగనాథ్‌ను అదే పోస్టులో కొనసాగిస్తే, అది ప్రభుత్వం , న్యాయవ్యవస్థ మధ్య మరింత ఘర్షణ వాతావరణానికి దారితీసే ప్రమాదం ఉంది. అంతేకాకుండా, ప్రభుత్వం ఆశించిన హైడ్రా అసలు లక్ష్యం పక్కదారి పట్టి, కేవలం చట్టవిరుద్ధమైన ఏజెన్సీగా ముద్రపడే ప్రమాదముంది. ఈ పరిణామాలతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి త్వరితగతిన నిర్ణయం తీసుకునే అవకాశాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. ఎ.వి. రంగనాథ్‌ను హైడ్రా కమిషనర్ బాధ్యతల నుంచి తప్పించి, మరొక అధికారికి బాధ్యతలు అప్పగించడం ద్వారా కోర్టు ఆదేశాలను గౌరవించినట్లవుతుందని, అలాగే ఏజెన్సీపై పడిన మరకను చెరిపేసి చట్ట పరిధిలోనే ఆక్రమణలపై చర్యలు కొనసాగించవచ్చని ప్రభుత్వం భావిస్తున్నట్లు సమాచారం. రాబోయే రెండు మూడు రోజుల్లో హైడ్రా నాయకత్వ మార్పుపై స్పష్టత వచ్చే అవకాశం ఉంది.హైదరాబాద్ నగరంలో చెరువుల పరిరక్షణ, ఆక్రమణల తొలగింపు లక్ష్యంగా ఏర్పాటైన హైడ్రా చేపట్టిన సంస్కరణల సత్ఫలితాలు ఇప్పుడు క్షేత్రస్థాయిలో స్పష్టంగా కనిపిస్తున్నాయి. ఒకప్పుడు దుర్గంధంతో అలమటిస్తూ, ఆక్రమణల కోరల్లో చిక్కుకుని మురుగు నీటి కుంటలా మారిన ఉప్పల్ నల్లచెరువు'.. నేడు కన్నులపండువగా, ఆహ్లాదకరమైన వాతావరణంతో పునరుజ్జీవం పోసుకుంది. చెరువును ఆధునీకరించి, సుందరీకరించిన తీరుపై ఉప్పల్ నివాసితులతో పాటు చుట్టుపక్కల ప్రాంతాల ప్రజల నుంచి హైడ్రా కమిషనర్ రంగనాథ్ , సిబ్బందిపై ప్రశంసల వర్షం కురుస్తోంది.కొన్నేళ్లుగా నల్లచెరువు పరివాహక ప్రాంతాల్లో భవన నిర్మాణ వ్యర్థాలు వేయడం, ప్లాస్టిక్ చెత్తతో నింపేయడం, అక్రమ నిర్మాణాలు వెలియడంతో చెరువు తన ఆస్తిత్వాన్ని కోల్పోయే స్థితికి చేరింది. వర్షం వస్తే చాలు పరిసర కాలనీలైన పీఏసీఎస్ కాలనీ, ఉప్పల్ ప్రధాన రహదారులు జలమయమయ్యేవి. ఈ పరిస్థితిని తీవ్రంగా పరిగణించిన హైడ్రా, జీహెచ్ఎంసీతో కలిసి సమగ్ర కార్యాచరణను చేపట్టింది. చెరువు పరిధిలోని అక్రమ నిర్మాణాలను తొలగించడమే కాకుండా, టన్నుల కొద్దీ పూడిక, చెత్తాచెదారాన్ని స్వల్పకాలంలోనే తొలగించి చెరువు నీటి నిల్వ సామర్థ్యాన్ని పెంచింది.చెరువులోకి మురుగునీరు నేరుగా చేరకుండా డైవర్షన్ ఛానెళ్లను ఏర్పాటు చేసి, గుర్రపుడెక్కను పూర్తిగా తొలగించారు. చెరువు కట్టను బలపరిచి దాని చుట్టూ వాకింగ్ ట్రాక్, విద్యుత్ దీపాలు, సందర్శకుల కోసం సుందరమైన బెంచీలు, పచ్చదనంతో కూడిన ల్యాండ్‌స్కేపింగ్‌ను తీర్చిదిద్దారు. సాయంత్రం వేళల్లో ఉప్పల్ వాసులు, చిన్నారులు, వృద్ధులు ప్రశాంతంగా గడిపేందుకు ఈ ప్రాంతం ఒక అద్భుతమైన వాకింగ్ అండ్ రీక్రియేషన్ స్పాట్ గా రూపాంతరం చెందింది.హైడ్రా పనుల పుణ్యమా అని దుర్గంధం, దోమల బెడద నుంచి విముక్తి లభించిందని, ఆస్తి విలువలు కూడా పెరిగాయని స్థానిక ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. సోషల్ మీడియా వేదికగా చెరువు బిఫోర్ ? ఆఫ్టర్ వీడియోలు, ఫోటోలు విపరీతంగా వైరల్ అవుతున్నాయి. కేవలం కూల్చివేతలకే పరిమితం కాకుండా.. ప్రజాధనం వృథా కాకుండా చెరువులను పునరుద్ధరించి, ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడంలో హైడ్రా తన ప్రత్యేక ముద్రను వేసిందని నెటిజన్లు, ఉప్పల్ వాసులు కొనియాడుతున్నారు.

కాక్రోచ్ తరహాలో క్రిమినల్ వేస్ట్ పార్టీ?

హైదరాబాద్, ఆగస్టు 3,తెలంగాణ ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి ఇంజినీరింగ్ గ్రాడ్యుయేట్ల ఉద్యోగార్హతలు, స్కిల్స్ లోపంపై మాట్లాడుతూ చేసిన క్రిమినల్ వేస్ట్ వ్యాఖ్యలు రాష్ట్ర రాజకీయాల్లో తీవ్ర తుఫాను రేపాయి. ఏటా 1.10 లక్షల మంది ఇంజినీరింగ్ పట్టాలు పొందుతున్నా కనీసం ఒక ఉద్యోగ దరఖాస్తు కూడా సొంతంగా నింపలేకపోతున్నారని, ఇది విద్యావ్యవస్థ పరిధిలో క్రిమినల్ వేస్ట్ అని ఆయన వ్యాఖ్యానించడం విమర్శలకు దారితీసింది. ఈ కామెంట్లపై ప్రధాన ప్రతిపక్షమైన బీఆర్ఎస్ తో పాటు బీజేపీ నేత ఈటల రాజేందర్ వంటి వారు యువతను కించపర్చారని రేవంత్ క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేస్తున్నారు.ఈ క్రమంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రులు హరీష్ రావు, జగదీష్ రెడ్డిలు రేవంత్ రెడ్డిపై విరుచుకుపడ్డారు. సీఎం వెంటనే విద్యార్థులకు, ఉపాధ్యాయులకు బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ప్రొఫెషనల్ అర్హతలు, కనీస పోటీ పరీక్ష రాసిన అనుభవం లేని సీఎం యువత ఆత్మగౌరవాన్ని దెబ్బతీశారని ఆరోపిస్తూ, జెన్-జీ యువత , ఇంజినీరింగ్ విద్యార్థులు ఈ వ్యాఖ్యలపై తిరగబడాలని కేటీఆర్ పిలుపునిచ్చారు. డిజిటల్ మాధ్యమాల్లో రేవంత్ వ్యాఖ్యలపై విద్యార్థుల నిరసనను ఒక రాజకీయ ఉద్యమంగా మార్చేందుకు బీఆర్ఎస్, బీజేపీ సోషల్ మీడియా విభాగాలు వ్యూహాత్మకంగా వ్యవహరిస్తున్నాయి.తాజాగా సోషల్ మీడియాలో కాక్రోచ్ అనే పదాన్ని ఒక విమర్శగా ఉపయోగించినప్పుడు, దాన్ని ప్రతిఘటిస్తూ కాక్రోచ్ జనతా పార్టీ ఎలా పుట్టుకొచ్చిందో, సరిగ్గా అలాగే ఇప్పుడు రేవంత్ వ్యాఖ్యలను రీ-బ్రాండ్ చేస్తూ క్రిమినల్ వేస్ట్ అనే ట్యాగ్‌ను విద్యార్థులు ఒక నిరసన చిహ్నంగా మలుచునేలా చేసేందుకు రాజకీయ పార్టీలు ప్రోత్సాహం ఇస్తున్నాయి. మేము క్రిమినల్ వేస్ట్ కాము.. నవ తెలంగాణ నిర్మాతలము అనే హ్యాష్‌ట్యాగ్‌లు, మిమ్‌లు, షార్ట్ వీడియోలతో జెన్-జీ తీవ్రస్థాయిలో రీ-కౌంటర్లు ఇస్తోంది. ఈ భావోద్వేగాన్ని ప్రతిపక్షాలు క్యాష్ చేసుకోవడానికి క్రిమినల్ వేస్టే పార్టీ పెట్టేలా యువజన సమూహాలను ఆన్‌లైన్ వేదికగా ప్రోత్సహించేందుకు సిద్ధమవుతున్నాయి.భారత రాజకీయాల్లో ముఖ్యంగా పొలిటికల్ మిమ్‌లతో ఆడుకునే ప్రస్తుత జెన్-జీ తరం ఎప్పటికప్పుడు సరికొత్త నెరేటివ్‌లను సృష్టిస్తుంది. ఒక వివాదాస్పద పదాన్ని పట్టుకుని దాన్నే ఒక ఐడెంటిటీగా మార్చుకోవడం గ్లోబల్ డిజిటల్ ట్రెండ్. గతంలో కేటీఆర్, ఇతర నేతలు ఉపయోగించిన పదాలను కాంగ్రెస్ ట్రోల్ చేయగా, ఇప్పుడు కాంగ్రెస్ సీఎం వ్యాఖ్యలను బీఆర్ఎస్ అస్త్రంగా మార్చుకుంది. డిజిటల్ ప్లాట్‌ఫామ్‌లపై విద్యార్థులు ఆత్మగౌరవ నిరసనలు తెలుపడానికి ప్రతిపక్ష పార్టీలు వెనకుండి బ్యాకింగ్, టెక్నికల్ సపోర్ట్, ట్రెండింగ్ ప్రోత్సాహాన్ని అందించడం ఖాయంగా కనిపిస్తోంది.అయితే, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన ఈ వ్యాఖ్యల వెనుక ఉన్న అసలు ఉద్దేశం విద్యాసంస్కరణలేనని కాంగ్రెస్ వర్గాలు సమర్థిస్తున్నాయి. డిగ్రీలు ఉన్నా స్కిల్స్ లేని విద్యార్థులను తీర్చిదిద్దడానికి జర్మనీ, ఫిన్లాండ్ మోడల్స్‌లో మొదటి రెండేళ్లు బేసిక్ విద్య, చివరి రెండేళ్లు ప్రాక్టికల్ విదేశీ లాంగ్వేజెస్, అప్రెంటిస్‌షిప్ నైపుణ్యాలు ఇవ్వడమే తమ ప్రభుత్వ లక్ష్యమని వారు పేర్కొంటున్నారు. అయితే, విధానపరమైన లోపాన్ని ఎత్తిచూపే క్రమంలో వాడిన క్రిమినల్ వేస్ట్ అనే పదం కమ్యూనికేషన్ ఫెయిల్యూర్‌గా మారి, రాజకీయ ప్రత్యర్థులకు రాజకీయ ఆయుధంగా మారింది. రాజకీయ ప్రయోజనాల కోసం ప్రతిపక్షాలు జెన్-జీ అసంతృప్తిని క్రిమినల్ వేస్ట్ ఉద్యమంగా మార్చేందుకు ఎంత ప్రయత్నించినా, అది ఎంతకాలం మనుగడ సాగిస్తుందనేది ఆసక్తికరంగా మారింది.

అందుబాటులోకి తొలి ప్రైవేట్ ఆయిల్ పామ్

ఖమ్మం, ఆగస్టు 3,తెలంగాణలో తొలి ప్రైవేటు సమీకృత ఆయిల్‌పామ్ పరిశ్రమ ఖమ్మం జిల్లా అంజనాపురంలో ఈ నెల 20న ప్రారంభం కానుంది. గోద్రెజ్ ఆగ్రోవెట్ సంస్థ రూ.300 కోట్ల పెట్టుబడితో 113.5 ఎకరాల్లో నిర్మించిన ఈ ప్రాజెక్టు ద్వారా 700 మందికి ఉపాధి లభించనుంది. మలేసియా భాగస్వామ్యంతో దేశంలోనే తలమానికంగా నిలిచే సీడ్ గార్డెన్‌ను ఇక్కడ ఏర్పాటు చేస్తున్నారు. దీంతో పాటు రాష్ట్రంలో నిర్మాణంలో ఉన్న మరో ఆరు ఆయిల్‌పామ్ ఫ్యాక్టరీలను ఈ ఏడాది చివరికల్లా పూర్తి చేయాలని ప్రభుత్వం భావిస్తోంది.తెలంగాణ వ్యవసాయ, పారిశ్రామిక రంగాల్లో సరికొత్త విప్లవానికి నాంది పలుకుతూ రాష్ట్రంలోనే మొట్టమొదటి ప్రైవేటు సమీకృత ఆయిల్‌పామ్ పరిశ్రమ ప్రారంభానికి సర్వం సిద్ధమైంది. ప్రముఖ గోద్రెజ్ ఆగ్రోవెట్ లిమిటెడ్ సంస్థ ఖమ్మం జిల్లా కొణిజర్ల మండలం గుబ్బగుర్తి రెవెన్యూ పరిధిలోని అంజనాపురం గ్రామపంచాయతీలో ఈ మెగా ప్రాజెక్టును నిర్మించింది. దాదాపు రూ.300 కోట్ల భారీ పెట్టుబడితో 113.5 ఎకరాల విస్తీర్ణంలో ఏర్పాటైన ఈ సమీకృత పరిశ్రమను ఈ నెల 20న ప్రారంభించేందుకు సంస్థ సర్వ సిద్ధం చేసింది. ఈ ప్రతిష్టాత్మక కార్యక్రమానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని సంస్థ ప్రతినిధులు ఇప్పటికే ఆహ్వానించారు. ఈ పరిశ్రమ ద్వారా ప్రత్యక్షంగా, పరోక్షంగా దాదాపు 700 మంది స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు లభించనున్నాయి.ఈ పరిశ్రమలో ఇప్పటికే నర్సరీ కార్యకలాపాలు ముమ్మరంగా సాగుతుండగా.. దాదాపు మూడు లక్షల మొక్కలను పెంచుతున్నారు. ఇందులో భాగంగా ఇప్పటికే 1.40 లక్షల మేలైన మొక్కలను రైతులకు సరఫరా చేశారు. ఈ పరిశ్రమ పరిధి కిందికి సంగారెడ్డి జిల్లాతో పాటు ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల్లోని 12 మండలాలను ప్రభుత్వం కేటాయించింది. ఈ సరికొత్త ఫ్యాక్టరీతో తెలంగాణలో ఆయిల్‌పామ్ పరిశ్రమల సంఖ్య నాలుగుకు చేరుకోనుంది. ప్రస్తుతం భద్రాద్రి జిల్లాలోని అప్పారావుపేటలో గంటకు 90 టన్నులు, అశ్వారావుపేటలో గంటకు 30 టన్నులు, సిద్దిపేట జిల్లా నర్మెటలో గంటకు 30 టన్నులతో కర్మాగారాలు నడుస్తుండగా.. అంజనాపురం కర్మాగారం గంటకు 15 టన్నుల సామర్థ్యంతో అందుబాటులోకి వస్తోంది. ఇదే కాకుండా కల్లూరుగూడెం, బీచ్‌పల్లి, ఇంచర్ల, పెద్దరాత్‌పల్లి, సంకిరెడ్డిపల్లి, యాచారంలలో నిర్మాణ దశలో ఉన్న మరో ఆరు కర్మాగారాలను ఈ ఏడాది చివరి నాటికి పూర్తి చేయాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది.ఈ ప్రాజెక్టులో ఏర్పాటు కానున్న సీడ్ గార్డెన్ దేశానికే తలమానికంగా నిలవనుందని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు హర్షం వ్యక్తం చేశారు. దేశంలోనే ఎక్కడా లేని విధంగా మలేసియా కంపెనీ భాగస్వామ్యంతో గోద్రెజ్ సంస్థ ఈ విత్తన తోటను అభివృద్ధి చేస్తోందని ఆయన తెలిపారు.

విద్యా వ్యవస్థ అంత దారుణమా...

హైదరాబాద్, ఆగస్టు 3,మన రాష్ట్రంలో ప్రతి సంవత్సరం సుమారు లక్షా పదివేల మంది విద్యార్థులు వివిధ ఇంజినీరింగ్ కళాశాలల నుంచి పట్టాలు పొందుతున్నారు. కానీ ఈ పట్టాలు చేతపట్టుకుని బయటకు వస్తున్న యువతలో కేవలం పదిహేను శాతం మంది మాత్రమే పరిశ్రమల ప్రమాణాలకు సరిపోతున్నారు. మిగిలిన మెజారిటీ విద్యార్థులు కనీసం ప్రాథమిక కోడింగ్ లేదా కమ్యూనికేషన్ నైపుణ్యాలు లేక ఇబ్బందులు పడుతున్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విద్యార్థుల పరిస్థితిని ప్రస్తావిస్తూ కఠినమైన పదాలు వాడారు. గమనించాల్సిన విషయం ఏమిటంటే గతంలో కేసీఆర్ కూడా అసెంబ్లీలో ఇదే ఆందోళన వ్యక్తం చేశారు. ఇద్దరు నేతల మాటల శైలి వేరుగా ఉన్నప్పటికీ వారిద్దరి ఆవేదన వెనుక ఉన్న ప్రధాన కారణం మన విద్యావ్యవస్థలో నెలకొన్న తీవ్రమైన లోపమే.సాంకేతిక విద్య ఈ స్థాయికి దిగజారడానికి ప్రధాన కారణం విద్యావ్యవస్థ పూర్తిగా వ్యాపారమయం కావడమే. గత కొన్ని సంవత్సరాలుగా పుట్టగొడుగుల్లా వెలిసిన ప్రైవేట్ కళాశాలల్లో తగినంత మౌలిక వసతులు అసలే లేవు. ఆధునిక ప్రయోగశాలలు లేకపోవడం అలాగే అనుభవం ఉన్న నాణ్యమైన అధ్యాపకుల కొరత స్పష్టంగా కనిపిస్తోంది. ప్రపంచం ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వైపు వేగంగా దూసుకుపోతుంటే చాలా కాలేజీలు ఇంకా కాలం చెల్లిన సిలబస్‌నే బోధిస్తున్నాయి. ప్రశ్నాపత్రాలు కేవలం పుస్తకాల్లోని విషయాలను గుడ్డిగా గుర్తుపెట్టుకుని రాసే రీతిలోనే ఉంటున్నాయి. దీనివల్ల విద్యార్థుల్లో నమన్యలను స్వయంగా పరిష్కరించే ధోరణి పూర్తిగా కరువవుతోంది.తల్లిదండ్రులు తమ కష్టపడిన సంపాదనతో పాటు ప్రభుత్వం నుంచి వచ్చే ఫీజు సాయాన్ని కలిపి లక్షల రూపాయలు వెచ్చిస్తున్నారు. పిల్లలను ఎంతో ప్రయాసపడి ఇంజినీరింగ్ చదివిస్తే డిగ్రీ పూర్తయ్యాక ప్రైవేట్ రంగానికి అవసరమైన నైపుణ్యాలు రావడం లేదు. దీనితో నిరుద్యోగ యువత తీవ్ర నైరాశ్యంలోకి వెళ్లిపోతూ చివరకు ప్రభుత్వ ఉద్యోగాల కోసం తీవ్రంగా ఒత్తిడి తెస్తున్నారు. ఇంజినీరింగ్ పాసైన కుర్రాడు కనీసం చిన్న ఉద్యోగానికైనా సరిగ్గా వెళ్లలేకపోతున్నాడనే ఆవేదన పాలకులలో స్పష్టంగా కనిపిస్తోంది. నాయకులు చేసిన తీవ్రమైన వ్యాఖ్యలలో ఎవరి మనోభావాలను కించపరచాలనే ఉద్దేశం లేదు. అక్కడ కనిపిస్తున్నది సమాజం ముందున్న ఒక స్పష్టమైన వాస్తవం.పరిశ్రమల అవసరాలకు తగ్గ ప్రాక్టికల్ నైపుణ్యాలు లేకపోవడం వల్ల యువత తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. సరైన శిక్షణ లేని కారణంగా కనీసం ఒక చిన్న దరఖాస్తును కూడా సరిగ్గా రాయలేని స్థితిలో విద్యార్థులు బయటకు వస్తున్నారు. ఈ పరిస్థితిని మార్చడానికి కేవలం విమర్శలు సరిపోవు కానీ సరైన ప్రణాళికలు అవసరం. కాలేజీలు కేవలం మార్కులు అలాగే సర్టిఫికెట్లు ఇచ్చే యంత్రాలుగా మారడం వల్ల సమాజానికి ఒరిగేది ఏమీ లేదు. సాంకేతిక రంగంలో ప్రపంచంతో పోటీపడే అర్హతలను అందించేలా విద్యాప్రమాణాలు పూర్తిగా మారాలి. అప్పుడే యువతకు బంగారు భవిష్యత్తు లభిస్తుంది.ప్రస్తుత తరానికి అర్థమయ్యేలా సులభమైన మంచి తెలుగులో మన విద్యావ్యవస్థను పూర్తిగా ప్రక్షాళన చేసుకోవాలి. యువత కేవలం డిగ్రీ పత్రాల కోసం కాకుండా నిజమైన నైపుణ్యాలు సంపాదించే దిశగా అడుగులు వేయాలి. ప్రభుత్వం కూడా కాలం చెల్లిన సిలబస్‌ను మార్చి పరిశ్రమలకు కావాల్సిన కోర్సులను కాలేజీల్లో ప్రవేశపెట్టాలి. అప్పుడే ఈ రాష్ట్రంలోని ప్రతి విద్యార్థి ప్రపంచ వేదికపై గర్వంగా నిలబడగలుగుతాడు. నేటితరం యువతకు కావాల్సింది కేవలం డిగ్రీ కాదు కానీ అద్భుతమైన సృజనాత్మకత. ఈ దిశగా అందరూ కలిసికట్టుగా ఆలోచించి తగిన చర్యలు తీసుకోవాల్సిన సమయం ఆసన్నమైంది.

శ్రీ ఉజ్జయిని మహంకాళి ఆలయంలో రంగం కార్యక్రమం అనంతరం మీడియా సమావేశంలో మంత్రి పొన్నం ప్రభాకర్



సికింద్రాబాద్ ,సికింద్రాబాద్ శ్రీ ఉజ్జయిని మహంకాళి ఆలయంలో బోనాల ఉత్సవాలు ఘనంగా జరిగాయి అమ్మవారి రంగం కార్యక్రమంలో భవిష్యవాణి తెలిపారు.తెలంగాణ లో మంచి వర్షాలు పడతాయని అమ్మవారు చెప్పారు.రాష్ట్రంలో సమృద్ధి వర్షాలతో పాడి పంటలతో ప్రజలంతా ఆయు ఆరోగ్యాలతో ఉండాలని తెలంగాణ సాంప్రదాయ ఆచారలతో ఆషాఢ మాస బోనాలకు ప్రభుత్వం తరుపున అన్ని రకాల ఏర్పాట్లు చేయడం జరిగింది.దేవాదాయ శాఖ, రెవెన్యూ అన్ని విభాగాల శాఖలు భక్తులకు అన్ని రకాల సౌకర్యాలు కల్పించడం జరిగిందిప్రభుత్వం ఏర్పాటు చేసిన సౌకర్యాలు ఉచిత బస్సు ప్రయాణం..మంచి సౌకర్యాలతో మూడింతలు భక్తులు వచ్చారు కొంత భక్తులకు ఇబ్బంది కలిగింది.హైదరాబాద్ ప్రజలకు ధన్యవాదాలు.. బోనాల సందర్భంగా లక్షలాది మంది వచ్చిన ట్రాఫిక్ తదితర ఇబ్బందులు కలిగిన సహకరించారురెవెన్యూ, పోలీస్, దేవాదాయ శాఖ, అన్ని విభాగాల సమన్వయం తో బోనాలు సమర్థవంతంగా నిర్వహించడం జరిగిందిదేవాలయాలకు వెళ్లినపుడు దర్శనాలకు గుర్తింపు కార్డు ఇవ్వాలని జోగిని లు కోరారు.జోగిని లకు మున్సిపల్ కోపరేషన్ లో సభ్యులు గా ఇవ్వాలని వారికి కేబినెట్ నిర్ణయించింది వారికి ఉద్యోగాలు ఇస్తున్నాందేవాదాయ శాఖ కమిటీ కి సంబంధించి వారికి గుర్తింపు ఇచ్చే విషయంలో ప్రభుత్వం పరిశీలిస్తుంది.అమ్మవారి విగ్రహ ప్రతిష్టాపన పై దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ ఇక్కడే ఉన్నారు అధికారులతో కలిసి కమిటీ ఏర్పాటు చేసి నివేదిక మీద ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటుంది.

గిరిజన పేద ప్రజలకు భూములు పంపిణీ చేయాలి

గిరిజన సమాఖ్య డిమాండ్, వినతి పత్రం సమర్పణ

నరసరావుపేట, :వినుకొండ నియోజకవర్గంలోని గల బొల్లాపల్లి మండలం గండి గనుమల గ్రామ సర్వేనెంబర్ 430 లో ప్రభుత్వ బంజర భూమి ఏ 169.80 సెంట్లు కలదు. కొంతకాలం క్రితం గిరిజన, ఇతర ప్రజా సంఘాల ఆధ్వర్యంలో నిరసనలు తెలియజేసి అర్జీలు ఇవ్వడం జరిగింది. ఈ మేరకు సర్వే చేస్తామని రెవిన్యూ అధికారులు ఇంతవరకు చేపట్టడం లేదని, ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో భాగంగా గిరిజన సమాఖ్య ఆధ్వర్యంలో డిఆర్ఓ అద్దయ్యకు సోమవారం వినతి పత్రం అందజేయడం జరిగింది. గిరిజన సమాఖ్య రాష్ట్ర సహాయ కార్యదర్శి బి. శ్రీను నాయక్ మాట్లాడుతూ, జిల్లా కలెక్టర్ కి అనేకసార్లు అర్జీలు ఇవ్వడం జరిగింది. నేటి వరకు రెవిన్యూ పరంగా ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం చాలా బాధాకరమన్నారు. ఆ భూమి కొంతమేరకు గిరిజన ప్రజలు సాగు చేసుకుంటున్నారు. మరి కొంత భూమి బీడుగా ఉంది. నిరుపేదలైన గిరిజన ప్రజలకు భూ పంపిణీ చేస్తే వారి జీవన భృతికి ఉపయోగ పడుతుందన్నారు. సంబంధిత శాఖ అధికారులతో మాట్లాడి సమగ్ర సర్వే జరిపి, నిరుపేద గిరిజనులకు భూములు పంచాలని కోరారు. ఈ కార్యక్రమంలో నరసరావుపేట గిరిజన సమాఖ్య ప్రధాన కార్యదర్శి కోయ శ్రీన, ఉపాధ్యక్షులు పాలపర్తి కోటేశ్వరరావు, ఏఐవైఎఫ్ నాయకులు బి. రాంబాబు నాయక్, తోపాటు పలువురు పాల్గొన్నారు.

'రష్యన్ అమెజాన్' వేర్‌హౌజ్‌పై ఉక్రెయిన్ డ్రోన్ దాడి

మాస్కో: రష్యాపై భీకర స్థాయిలో డ్రోన్లతో అటాక్ చేసింది ఉక్రెయిన్. శనివారం రష్యా చేసిన దాడికి ప్రతీకారంగా ఉక్రెయిన్ విరుచుకుపడింది. అయితే వ్లాదిమిర్ ప్రాంతంలో ఉన్న వేర్‌హౌజ్‌ను టార్గెట్ చేసింది. రష్యాన్‌లో ఆన్‌లైన్ రిటేలర్‌గా ఉన్న వైల్డ్‌బెర్రీస్ వేర్‌హౌజ్‌పై దాడి చేసింది. దీన్ని రష్యా అమెజాన్‌గా కీర్తిస్తుంటారు. మాస్కోకు సుమారు 180 కిలోమీటర్ల దూరంలో ఉన్న వ్లాదిమిర్ ప్రాంతంలో ఉన్న వేర్‌హౌజ్‌ను డ్రోన్‌తో అటాక్ చేసినట్లు వీడియోలు రిలీజ్ అయ్యాయి. వైల్డ్ బెర్రీస్ వేర్‌హౌజ్.. రష్యాలో కీలకమైన లాజిస్టిక్ హబ్. అయితే ఆ కేంద్రాలను ఉక్రెయిన్ టార్గెట్ చేస్తున్నది. రష్యా మిలిటరీకి డ్రోన్ కాంపోనెంట్లు, నావిగేషన్ ఎక్విప్మెంట్, ఇతర సామాగ్రిని ఈ వేర్‌హౌజ్‌ల నుంచి సరఫరా చేస్తుంటారు. వైల్డ్‌బెర్రీస్ సైట్లపై ఇటీవల ఉక్రెయిన్ వరుసగా దాడి చేస్తున్న విషయం తెలిసిందే. శనివారం రష్యా బాలిస్టిక్ క్షిపణులతో కీవ్‌పై దాడి చేసింది. ఆ ఘటనలో 9 మంది మృతిచెందగా, డజన్ల సంఖ్యలో గాయపడ్డారు. ఉక్రెయిన్‌లోని పలు నగరాల్లో విద్యుత్తు సరఫరా నిలిచిపోయింది.



తల్లిపాల వారోత్సవాల పోస్టర్ ఆవిష్కరణ



నీలగిరి, ఆగస్టు 03 : పుట్టిన బిడ్డకు గంటలోనే తల్లి పాలు తాగించడం వల్ల రోగ నిరోధక శక్తి పెంపుతుందని నల్లగొండ ఆర్డీఓ వై.ఆశోక్ రెడ్డి అన్నారు. ప్రపంచ తల్లి పాల వారోత్సవాలు -2026లో భాగంగా ఐసీడీఎస్ ఆధ్వర్యంలో నిర్వహించనున్న కార్యక్రమాల పోస్టర్‌ను సోమవారం కార్యాలయంలో ఆయన ఆవిష్కరించారు. ఈ నందర్భంగా మాట్లాడుతూ..అంగన్‌వాడీలు, ఆశ వర్కర్లు ఇంటింటి సందర్శనలు చేసి గర్భిణీలు, బాలింతలకు తల్లి పాల ప్రాముఖ్యతను వివరించాలన్నారు. అంగన్‌వాడీ కార్యకర్తలు, ఏఎన్ఎంలు గ్రామ స్థాయిలో ఈ అవగాహనను విస్తృతంగా తీసుకువెళ్లాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నల్లగొండ సీడీపీఓ చంద్రకళ, నకిరేకల్ సిడీపీఓ అసరా అంజూమ్, సిబ్బంది పాల్గొన్నారు.

మా అన్నంలో మట్టి పోసిర్రు..
గాజులరామారం కూల్చివేతల బాధితురాలు



గాజులరామారంలో కాంగ్రెస్ సర్కార్ బుల్డోజర్లతో మరోసారి కూల్చివేతలు చేపడుతూ పేద ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తోంది. రెవెన్యూ అధికారులు పారిశ్రామిక షెడ్లు, దుకాణాలను కూల్చివేయగా.. అడ్డుకునేందుకు ప్రయత్నించిన వారిపై పోలీసులు లాఠీలతో దాడి చేశారు. ఈ క్రమంలో బాధితులు ఏమి చేయాలో దిక్కుతోచని స్థితిలోకి వెళ్లిపోయారు.గాజులరామారంలో ప్రభుత్వ కూల్చివేతల్లో ఇల్లు కోల్పోయిన ఓ బాధితురాలు మాట్లాడుతూ.. మేం 50 ఏళ్లుగా ఇక్కడే ఉంటున్నాము, కాగితాలు వేరుకుంటం.. గరీబోళ్లం మేం. మేమేం బంగ్లాలు, మేడలు కట్టుకోలేదు. రోజూ కష్టం చేసేటోళ్లం. మా ఇల్లు చూడండి పోయి అంటూ ఆవేదన వ్యక్తం చేసింది. మేం గరీబోళ్లం సార్.. కొట్టకు సార్ అన్నా వినకుండా మమ్మల్ని కొట్టారంది. మాకు పైనుంచి ఆర్డర్ వచ్చింది.. అధికారులు మిమ్మల్ని చంపినా కానీ అడిగేవాళ్లు ఎవరూ లేరంటున్నారు. మాకు పొద్దున్నుంచి అన్నం లేదు.. మా అన్నంలో మట్టిపోసిర్రు. మా ఇల్లును కూలగొట్టిర్రని ఆవేదన వ్యక్తం చేసింది. 50 ఏండ్ల నుంచి మమ్మల్ని ఎవరూ ఏం అనలేదు.. కానీ ఇప్పుడు ఇలా చేస్తున్నారని మండిపడ్డది.


మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డికి
బీఆర్ఎస్ ఎర్రుపాలెం నాయకుల నివాళి

ఎర్రుపాలెం, ఆగస్టు 03 : నర్సంపేట మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు పెద్ది సుదర్శన్ రెడ్డి ఇటీవల మృతి చెందడంతో ఖమ్మం జిల్లా ఎర్రుపాలెం మండల బీఆర్ఎస్ కమిటీ నాయకులు సోమవారం మన్నేపల్లి గ్రామంలోని ఆయన స్వగృహాన్ని సందర్శించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా పెద్ది సుదర్శన్ రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ప్రజా ప్రతినిధిగా, పార్టీ బలోపేతానికి అంకితభావంతో పని చేసిన ఆయన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. ఆయన మరణం పార్టీకి, ప్రజలకు తీరని లోటని పేర్కొంటూ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. భగవంతుడు వారి కుటుంబానికి మనోధైర్యాన్ని ప్రసాదించాలని ఆకాంక్షించారు.బీఆర్ఎస్ మండల కార్యదర్శి యన్నం శ్రీనివాసరెడ్డి, సర్పంచ్ ఇనపనూరి లాలయ్య, సీనియర్ మండల నాయకులు కుడుముల మల్లికార్జునరెడ్డి, శీలం నారాయణరెడ్డి, బొర్రా నరసింహారావు, యరమల కృష్ణారెడ్డి, కోట లోకేష్, గద్దల శ్రీనివాసరావు, తిరుపతిరావు, కాళేశ్వరరావు, కత్తి నాగేశ్వరరావు, కాలసాని వెంకటనారాయణ, కూరపాటి నాగేశ్వరరావు, సురేష్ తదితరులు పాల్గొని పెద్ది సుదర్శన్ రెడ్డి సేవలను స్మరించుకుంటూ ఘనంగా నివాళులర్పించారు.



ప్రపంచవ్యాప్తంగా 140 కోట్ల మందిపై నిఘా వేసిన చైనా..!

చైనా ప్రపంచవ్యాప్తంగా 140 కోట్లకుపైగా ప్రజలపై నిఘా పెట్టినట్లు అమెరికా కు చెందిన ఓ పత్రిక సంచలన కథనాన్ని వెలువరించింది. ఆ దేశ నిఘాలోని వారిలో సొంత పౌరులు సహా సందర్శనకు వచ్చిన విదేశీయులు కూడా ఉన్నట్లు తెలిపింది.అంతర్జాతీయ మీడియా కథనాల ప్రకారం.. చైనా తన సొంత ప్రజలపై ఎలా నిఘా పెడుతుందో తెలుసుకోవడానికి జనవరిలో మార్క్ హోఫర్ అనే సైబర్ సెక్యూరిటీ పరిశోధకుడు ఇంటర్నెట్‌లో వెతుకుతుండగా.. 'డైనమిక్ కంట్రోల్ ప్లాట్‌ఫామ్ ఫర్ ఓవర్సీస్ పర్సనల్' అనే వెబ్‌సైట్‌లో తన పేరు, ఫొటో, పాస్‌పోర్ట్ సంఖ్య, గతంలో చైనా పర్యటన సమయంలో ఉపయోగించిన మొబైల్ నంబర్ సహా అన్ని వివరాలు కనిపించడంతో ఆశ్చర్యానికి గురయ్యారు.ఆ వెబ్‌సైట్‌లో ముఖ్యంగా చైనాలోని జాంగ్‌జియాకోవు నగరానికి వెళ్లిన విదేశీయుల వివరాలు అధికంగా ఉన్నట్లు గుర్తించారు. వారిలో భారత్, తైవాన్, ఆస్ట్రేలియా, కెనడా, న్యూజిలాండ్, బ్రిటన్, అమెరికా, ఈజిప్ట్, ఇరాన్, ఇజ్రాయెల్, మొరాకో, పాకిస్థాన్, సూడాన్ ప్రజలు ఉన్నట్లు తెలుస్తోంది. జాంగ్‌జియాకోవు హెబే నార్మల్ యూనివర్సిటీలో చేరిన విదేశీ విద్యార్థుల సమాచారం కూడా ఇందులో ఉంది. అయితే వారిలో భారత్, పాక్‌కు చెందిన వారే అధికం కావడం గమనార్హం.ఆ వెబ్‌సైట్‌లో వారి వ్యక్తిగత వివరాలు సహా వారు ఎక్కడెక్కడికి వెళ్తున్నారు, ఏం చేస్తున్నారనే సమాచారం నమోదై ఉన్నది. వీరందరినీ చైనా అధికారులు కెమెరాలు, ఫోన్ సిగ్నల్స్ ద్వారా ట్రాక్ చేస్తున్నారు. వారందరూ స్వదేశాలకు వెళ్లాక కూడా ఈ నిఘా కొనసాగుతుండడం గమనార్హం. చైనాలోని పోలీస్ విభాగాలకు రోబోటిక్స్, నిఘా పరికరాలను విక్రయించే 'ఆరిజిన్ డైనమిక్' అనే సంస్థకు కూడా ఈ వెబ్‌సైట్‌తో సంబంధాలు ఉన్నట్లు తెలుస్తోంది. ఈ డేటా అక్కడి పోలీసులకు అందుబాటులో ఉంది. ప్రజలు ఎక్కిన విమానాలు, వారి సీటు నెంబరు, రైళ్ల వివరాలు అందులో అందుబాటులో ఉన్నాయి.2019లో హాంకాంగ్‌లో భారీ స్థాయిలో ప్రభుత్వ వ్యతిరేక ప్రదర్శనలు చెలరేగినప్పటి నుంచి అక్కడి ప్రభుత్వం నిఘాను మరింత పెంచింది. దేశ ప్రజల విదేశీ భాగస్వాములపైనా ప్రత్యేక నిఘా ఉంచింది. అయితే ఈ సైట్‌లోని సమాచారమంతా మే నెలలో అదృశ్యం కావడం గమనార్హం. సైబర్ సెక్యూరిటీ పరిశోధకుడు మార్క్ హోఫర్ అప్పటికే వెబ్‌సైట్‌లోని డేటాను డౌన్‌లోడ్ చేసుకోవడంతో ఈ వివరాలు వెలుగులోకి వచ్చాయి. ఈ కథనాలపై చైనా నుంచి ఎటువంటి అధికారిక స్పందన రాలేదు.



సహజీవనంపై సుప్రీంకోర్టు సంచలన తీర్పు..
అలాంటి భాగస్వామిపై క్రిమినల్ కేసులు..

ఢిల్లీ: సహజీవనం అంశంపై భారత అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు సంచలన తీర్పునిచ్చింది. సహజీవనంలో భాగస్వామిని వేధింపులకు గురి చేస్తే భారతీయ శిక్షాస్మృతి (ఐపీసీ)లోని సెక్షన్ 498-ఏ ప్రకారం క్రిమినల్ కేసులు నమోదు చేయవచ్చని స్పష్టం చేసింది. పెళ్లి కాలేదనే కారణంతో భర్త స్థానంలో ఉన్న వ్యక్తి వేధింపుల ఆరోపణల నుంచి తప్పించుకోలేరని పేర్కొంది. వివాహం జరగలేదన్న కారణాన్ని చూపి బాధితురాలికి చట్టపరమైన రక్షణ కల్పించకపోవడం రాజ్యాంగంలోని ఆర్టికల్ 14కు విరుద్ధమని తెలిపింది. ఈ మేరకు జస్టిస్ సంజయ్ కరోల్, జస్టిస్ ఎన్.కోటిశ్వర్ సింగ్‌లతో కూడిన ధర్మాసనం తీర్పు వెలువరించింది.ఈ సందర్భంగా భర్త అనే పదానికి ధర్మాసనం విస్తృత వివరణను ఇచ్చింది. సహజీవన చేస్తున్న వ్యక్తిని భర్తతో సమానంగా పరిగణించవచ్చని తెలిపింది. ఇలాంటి వ్యక్తులు భాగస్వామిని వేధించి తప్పించుకోలేరని ధర్మాసనం పేర్కొంది. అయితే, అన్ని రకాల సహజీవనాలకు ఈ తీర్పు వర్తించదని స్పష్టం చేసింది. పెళ్లి చేసుకుంటానని నమ్మించి సహజీవనం చేస్తూ హింసకు పాల్పడిన వారికే సెక్షన్ 498-ఏ వర్తిస్తుందని వెల్లడించింది. అలాగే, ప్రాథమిక విచారణ నిర్వహించకుండా తక్షణ అరెస్టులు చేయవద్దని పోలీసులకు కఠిన ఆదేశాలు జారీ చేసింది. ఈ సందర్భంగా సెక్షన్ 498-ఏ ఉద్దేశాన్ని ధర్మాసనం వివరించింది. ఈ సెక్షన్ మహిళలను భర్త లేదా అతని కుటుంబ సభ్యుల మానసిక, శారీరక వేధింపుల నుంచి రక్షించడానికే అని గుర్తు చేసింది. అలాంటి వేధింపులు కేవలం చట్టబద్ధమైన వివాహ బంధంలోనే జరుగుతాయని భావించడం వాస్తవాలకు విరుద్ధమని వ్యాఖ్యానించింది. వివాహిత మహిళకు ఒక రకమైన రక్షణ కల్పించి, అదే తరహా సంబంధంలో ఉన్న మరో మహిళకు రక్షణ నిరాకరించడం సహేతుకం కాదని ధర్మాసనం అభిప్రాయపడింది.వ్యక్తిగత స్వేచ్ఛలో భాగంగా జీవిత భాగస్వామిని ఎంచుకునే హక్కును చట్టం గుర్తించిందని ధర్మాసనం తెలిపింది. ఆ విధంగా భాగస్వామిని ఎంచుకున్న మహిళకు చట్టపరమైన రక్షణను నిరాకరించలేమని పేర్కొంది. సహజీవనం చేస్తున్న మహిళకు తన భాగస్వామి లేదా అతని కుటుంబ సభ్యుల నుంచి వేధింపులు ఎదురైతే ఆమెకు కూడా సమాన చట్టపరమైన రక్షణ కల్పించాల్సిందేనని సుప్రీంకోర్టు తేల్చి చెప్పింది.



లైంగిక వేధింపుల కేసు.. కేంద్రంపై ప్రియాంక గాంధీ విమర్శలు..

ఢిల్లీ, ఆగస్టు 3: మాజీ భారత రెజ్లింగ్ సమాఖ్య అధ్యక్షుడు బ్రిజ్ భూషణ్ శరణ్ సింగ్, మాజీ డబ్ల్యూఎఫ్ఐ అసిస్టెంట్ సెక్రటరీ వినోద్ తోమర్‌లను లైంగిక వేధింపుల కేసులో కోర్టు నిర్దోషులుగా ప్రకటించిన నేపథ్యంలో కాంగ్రెస్ ఎంపీ ప్రియాంక గాంధీ వాద్రా కేంద్ర ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు గుప్పించారు. ఈ అంశంపై ఇవాళ (సోమవారం) మీడియాతో మాట్లాడిన ప్రియాంక.. మహిళల భద్రత, సాధికారత గురించి కేంద్ర ప్రభుత్వం ఒకవైపు గొప్పలు చెప్పుకొంటుంటే, మరోవైపు ఇలాంటి పరిణామాలు చోటుచేసుకోవడం విడ్డూరమని వ్యాఖ్యానించారు.'ఒకవైపు యువతకు అండగా ఉన్నామని, మహిళా సాధికారత, మహిళా రిజర్వేషన్ల గురించి మాట్లాడుతారు. మరోవైపు ఇలాంటి పరిస్థితులు నెలకొంటున్నాయి' అని ప్రియాంక గాంధీ అన్నారు.అటు, కాంగ్రెస్ సీనియర్ నేత కేసీ వేణుగోపాల్ కూడా కేంద్ర ప్రభుత్వంపై విమర్శలు చేశారు. ప్రతిపక్షం లేవనెత్తుతున్న అంశాలపై పార్లమెంట్‌లో చర్చకు ప్రభుత్వం ముందుకు రావడం లేదని ఆరోపించారు. ప్రత్యేకంగా.. కేంద్ర హోంమంత్రి పార్లమెంట్‌కు హాజరుకాకపోవడాన్ని ప్రశ్నించిన ఆయన, గత పార్లమెంట్ సమావేశాల్లో చురుకుగా పాల్గొన్న హోంమంత్రి ఈసారి ఎందుకు సభకు రావడం లేదని నిలదీశారు.అలాగే అయోధ్య రామాలయ విరాళాల దుర్వినియోగం అంశంపై కూడా ప్రభుత్వం చర్చకు సిద్ధంగా లేదని ఆరోపించారు. విరాళాల దుర్వినియోగంపై ప్రశ్నిస్తున్న ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీపై కేసులు నమోదు చేస్తున్నారని, అసలు ఆరోపణలు ఎదుర్కొంటున్న వారిపై మాత్రం చర్యలు తీసుకోవడం లేదని కేసీ వేణుగోపాల్ విమర్శించారు.ఈ కేసు బ్రిజ్ భూషణ్ శరణ్ సింగ్ భారత రెజ్లింగ్ సమాఖ్య అధ్యక్షుడిగా ఉన్న సమయంలో మహిళా రెజ్లర్లు చేసిన లైంగిక వేధింపుల ఆరోపణలతో ప్రారంభమైంది. 2023లో ఢిల్లీ పోలీసులు ఆయనపై లైంగిక వేధింపులు, మహిళలపై దాడి, బెదిరింపులు తదితర అభియోగాలతో ఛార్జ్‌షీట్ దాఖలు చేశారు. ఈ కేసులో వినోద్ తోమర్ కూడా సహ నిందితుడిగా ఉన్నారు.



రామమందిర విరాళాల చోరీపై..
పార్లమెంట్‌లో ప్రతిపక్ష ఎంపీల నిరసన



న్యూఢిల్లీ: అయోధ్యలోని రామమందిర విరాళాల చోరీపై ప్రతిపక్ష ఎంపీలు సోమవారం కూడా నిరసన కొనసాగించారు. రామ మందిరం విరాళాల చోరీతో పాటు విద్యార్థి నిరసనకారులపై పోలీసుల బలప్రయోగంపై పార్లమెంట్ ప్రాంగణంలోని మకర ద్వారం ముందు నిరసన చేశారు. కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీ వాద్రా, ఎస్పీకి చెందిన డింపుల్ యాదవ్, ధర్మేంద్ర యాదవ్, టీఎంసీకి చెందిన మహువా మోయిత్రా, జేఎంఎంకు చెందిన మహువా మాఝీ, ఆర్ఎస్పీకి చెందిన ఎన్‌కే ప్రేమ్‌చంద్రన్ తదితర ఎంపీలు ఈ నిరసనలో పాల్గొన్నారు. కేంద్ర హోంమంత్రి అమిత్ షా పార్లమెంట్‌కు ఎందుకు రావడం లేదు? అన్న పెద్ద బ్యానర్‌ను ప్రదర్శించడంతోపాటు నినాదాలు చేశారు.కాగా, రామమందిరంలో విరాళాల చోరీకి ప్రతీకగా విరాళాల పెట్టెలను పార్లమెంట్ ఆవరణలో ఉంచారు. ప్రతిపక్ష ఎంపీలు ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ వాటి చుట్టూ బారులు తీరారు. కొందరు ఎంపీలు విరాళాల పెట్టెలో నగదు కూడా వేశారు. ఆ తర్వాత విరాళాల ఆదాయం లెక్కింపు సందర్భంగా చోరీ చేయడాన్ని ప్రతీతాత్మకంగా ప్రదర్శించారు.

వ్యవస్థ మొత్తం బ్రిజ్ భూషణ్‌నే కాపాడుతుంది: వినేశ్ ఫోగట్



బ్రిజ్ భూషణ్ లైంగిక వేధింపులపై మూడేళ్ల క్రితం మహిళా రెజ్లర్లు చేపట్టిన నిరసనలు దేశంలో సంచలనంగా మారిన విషయం తెలిసిందే. వీరి పోరాట ఫలితంగా బ్రిజ్ భూషణ్‌పై కేసు నమోదు చేశారు. విచారణ అనంతరం ఢిల్లీ కోర్టు బ్రిజ్ భూషణ్‌కు క్లీన్ చిట్ ఇస్తూ తీర్పు వెలువరించింది. దీనిపై వినేశ్ ఫోగట్ స్పందిస్తూ.. బ్రిజ్ భూషణ్‌ను రక్షించడానికి వ్యవస్థ మొత్తం పనిచేసిందని ఆరోపించారు. దీనిపై న్యాయపోరాటాన్ని కొనసాగిస్తామని వెల్లడించారు. మహిళా రెజ్లర్లు తమ పోరాటాన్ని విడిచిపెట్టరని, ఢిల్లీ కోర్టు తీర్పుపై అప్పీల్‌కు వెళతామని ఆమె పేర్కొన్నారు. ఈ విషయంలో ఉన్నత న్యాయస్థానంలో అప్పీలు చేయాలని తమ లీగల్ టీమ్‌కు సూచించామని వెల్లడించారు.అధికార పార్టీకి చెందిన ప్రముఖ నాయకుడిపై ఎఫ్ఐఆర్ (ఈఎఫ్) నమోదు చేయించడానికి ధైర్యాన్ని కూడగట్టుకుని వీధుల్లోకి వచ్చి నిరసనలు చేపట్టాం. కేసు వాపసు తీసుకోమని అతడు తన పలుకుబడితో, కండబలంతో ఫిర్యాదుదారులను బెదిరించాడని ఆమె ఆరోపించారు. అయినా భయపడకుండా తమ న్యాయపోరాటాన్ని కొనసాగించామని తెలిపారు. కానీ ఢిల్లీ కోర్టు అతడిని నిర్దోషిగా తేల్చడం మాకు తీవ్ర నిరాశను కలిగించిందని వాపోయారు. అయినా దీనిపై వెనుకడుగు వేయమని, న్యాయం జరిగే వరకు పోరాడతామని పేర్కొన్నారు.

ఇకపై జంతర్ మంతర్ వద్ద
ఆందోళనలు, నిరసనలు బంద్

దేశ రాజధాని ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద నిరసనల నిర్వహణపై సోమవారం సుప్రీంకోర్టులో కీలక విచారణ జరిగింది. నిరసనల నిర్వహణకు జంతర్ మంతర్ సరైన ప్రదేశం కాదంటూ సతీష్ చంద్ కౌశిక్ దాఖలు చేసిన ప్రజా ప్రయోజన వ్యాజ్యాన్ని సుప్రీంకోర్టు విచారణకు స్వీకరించింది.జంతర్ మంతర్ వద్ద జరుగుతున్న నిరసనల కారణంగా స్థానిక ప్రజలకు ఇబ్బందులు ఎదురవుతున్నాయని.. నిత్యావసర వస్తువుల సరఫరాకు, వైద్య సేవలకు ఆటంకం కలుగుతోందని సతీష్ చంద్ కౌశిక్ కోర్టుకు వివరించారు. ధర్నాలు, ఆందోళనలు నిర్వహించడానికి ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని కోరారు. పిటిషనర్ వాదనలు విన్న కోర్టు నిరసనలకు ప్రత్యామ్నాయ వేదిక కేటాయింపుపై కేంద్రాన్ని సంప్రదించాలని సొలిసిటర్ జనరల్‌కు సూచించింది.




జెన్ జీ టచ్ లో జనసేన

జనసేన పార్టీ

కాకినాడ, ఆగస్టు 3, ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో జనసేన పార్టీని మరింత బలోపేతం చేసేందుకు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ప్రత్యేక దృష్టి పెట్టారు. ప్రస్తుతం దేశవ్యాప్తంగా జెన్ జీ యువత కేంద్రంగా రాజకీయ పరిస్థితులు మారుతున్నాయి. ఈ నేపథ్యంలో జనసేన పార్టీని సైతం అదే ఆధునిక స్థాయిలో తీర్చిదిద్దాలని పవన్ గట్టిగా భావిస్తున్నారు. కేవలం పాత పద్ధతుల్లో కాకుండా మారుతున్న టెక్నాలజీ, సోషల్ మీడియా, సరికొత్త ఆలోచన విధానాలకు అనుగుణంగా పార్టీ యంత్రాంగాన్ని మార్పులు చేస్తున్నారు. ఇందులో భాగంగానే రాష్ట్ర అధికార ప్రతినిధుల కమిటీని రద్దు చేశారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 26 మంది నాయకులను వారి బాధ్యతల నుంచి తప్పించారు. నూతన నియామకాలు పూర్తి అయ్యే వరకు టీవీ డిబేట్లు, మీడియా సమావేశాలలో ఎవరూ పాల్గొనవద్దని స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. పార్టీ సంస్థాగత ప్రక్షాళన దిశగా ఈ నిర్ణయం చాలా కీలకమైన అడుగుగా రాజకీయ వర్గాలలో చర్చ జరుగుతోంది.రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు పూర్తి కావస్తున్న తరుణంలో రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని ఈ సమూల మార్పులు చేపడుతున్నారు. ఇప్పటికే ప్రకాశం అలాగే నెల్లూరు జిల్లాల కమిటీలను రద్దు చేసిన అధినాయకత్వం, పార్లమెంటరీ నియోజకవర్గాల వారీగా కొత్త కమిటీల బాధ్యతలను క్షేత్రస్థాయి క్యాడర్ కు అప్పగిస్తోంది. ఈ వరుస నిర్ణయాల కొనసాగింపుగానే ఇప్పుడు రాష్ట్రస్థాయి అధికార ప్రతినిధుల కమిటీని పూర్తిగా రద్దు చేయడం జరిగింది. రెండు తెలుగు రాష్ట్రాలలో జనసేనకు ప్రాతినిధ్యం వహిస్తున్న 26 మంది అధికార ప్రతినిధుల బాధ్యతలను హైకమాండ్ ఉపసంహరించుకుంది. కొత్త కమిటీల నియామకం జరిగే వరకు మీడియా ముందుకు వచ్చి మాట్లాడకూడదని కఠిన నిబంధనలు పెట్టారు. స్థానిక సంస్థల ఎన్నికల సమయానికి పార్టీని పూర్తి స్థాయిలో సన్నద్ధం చేయడమే ఈ ప్రక్షాళన ముఖ్య ఉద్దేశం. క్షేత్రస్థాయి నుంచి నాయకులను చురుగ్గా ఉంచడానికి ఈ కఠినమైన నిర్ణయాలు ఎంతగానో ఉపయోగపడతాయని పార్టీ భావిస్తోంది.జనసేన పార్టీ ఆవిర్భావం నుంచి యువతకు ఎప్పుడూ పెద్దపీట వేస్తూ వస్తున్నారు పవన్ కళ్యాణ్. అయితే ప్రస్తుత జెన్ జీ ట్రెండ్‌కి తగినట్లుగా పోరాటాలకు సిద్ధంగా ఉండే నాయకత్వాన్ని తయారు చేయాలని కోరుకుంటున్నారు. కొత్త తరపు గొంతుక పార్టీలో స్పష్టంగా వినిపించాలనే లక్ష్యంతో ఈసారి మరింత ప్రత్యేకమైన జాగ్రత్తలు తీసుకుంటున్నారు. పూర్తిగా ప్రక్షాళన చేసే పనిలో పడ్డ ఆయన కొత్త కమిటీల నియామకం పై సుదీర్ఘంగా కసరత్తు చేస్తున్నారు. ఈసారి కేవలం రాజకీయ నాయకులే కాకుండా చదువుకున్న విద్యాధికులతో పాటు ఐటీ ఉద్యోగులకు తగిన ప్రాధాన్యం ఇవ్వాలని భావిస్తున్నారు. అన్ని సామాజిక వర్గాల వారికి తగిన స్థానం కల్పించడం ద్వారా ప్రజల్లోకి బలమైన సంకేతాలు పంపాలని చూస్తున్నారు. వచ్చే నెలలో ఈ కొత్త కమిటీల పూర్తి జాబితాను అధికారికంగా ప్రకటించే అవకాశం ఉంది. యువత శక్తిని పూర్తిగా వినియోగించుకోవడం ద్వారా పార్టీ భవిష్యత్తును మరింత పటిష్టం చేయాలనే లక్ష్యంతో అడుగులు పడుతున్నాయి.దేశ రాజకీయాలను ఇటీవల కాలంలో జెన్ జీ తరహా ఉద్యమాలు ఒక కుదుపు కుదిపేశాయి. ఆ స్ఫూర్తిని దృష్టిలో ఉంచుకుని జనసేన పార్టీలో యువతతో పాటు చదువుకున్న టెక్కీలకు అత్యధిక ప్రాధాన్యం కల్పించాలని సమాచారం అందుతోంది. ముఖ్యంగా ఐటీ రంగానికి చెందిన నిపుణులు, సామాజిక అంశాలపై పూర్తి అవగాహన ఉన్న యువ నాయకులను ప్రోత్సహించి కీలక బాధ్యతలు అప్పగించాలని ఆలోచిస్తున్నారు. అన్ని వర్గాల ప్రజలకు సమ ప్రాధాన్యం ఇస్తూ సామాజిక సమీకరణాలను సమతుల్యం చేయడమే ఈ కొత్త కమిటీల ప్రత్యేకతగా నిలవనుంది. కేవలం సాంప్రదాయ ధోరణులకు పరిమితం కాకుండా నేటి డిజిటల్ యువతకు సులభంగా అర్థమయ్యే రీతిలో పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలని పవన్ కళ్యాణ్ కోరుకుంటున్నారు. ఈ ఆధునిక విధానం ద్వారా యువత పెద్ద ఎత్తున పార్టీ వైపు ఆకర్షితులు అవుతారని, రాబోయే ఎన్నికలలో ఇది పార్టీ విజయానికి ప్రధాన భూమిక పోషిస్తుందని అంతా భావిస్తున్నారు.మార్పు అనేది ఎప్పుడూ ఒక మంచి పరిణామం అని నమ్మే పవన్ కళ్యాణ్, జనసేన పార్టీలో చేస్తున్న ఈ ప్రక్షాళన భవిష్యత్తు రాజకీయాలకు ఒక దిక్సూచి కానుంది. టెక్నాలజీ యుగంలో దూసుకుపోతున్న నేటి తరానికి తగినట్లుగా పార్టీ యంత్రాంగాన్ని సంస్కరించడం ద్వారా సమాజంలో సరికొత్త రాజకీయ సంస్కృతికి నాంది పలుకుతున్నారు. అనుభవజ్ఞులైన సీనియర్ల మార్గదర్శకత్వంలోనే ఉంటూనే, నిర్ణయాలు తీసుకునే అధికారంలో యువతకు పెద్దపీట వేయడం ఈ కొత్త కమిటీల ప్రధాన ఉద్దేశం. రాబోయే కాలంలో జరగబోయే ప్రతి ఎన్నికను సవాల్‌గా తీసుకుని కూటమి ప్రభుత్వాన్ని మరింత ముందుకు తీసుకెళ్లాలని జనసేన శ్రేణులు ఉత్సాహంగా ఉన్నాయి. త్వరలో ప్రకటించబోయే కొత్త రాష్ట్ర కమిటీ జాబితా రాజకీయ వర్గాలలో పెను మార్పులకు కారణం కానుంది. పవన్ కళ్యాణ్ తీసుకున్న ఈ సాహసోపేతమైన నిర్ణయాలు పార్టీని ఏ విధంగా విజయతీరాలకు చేర్చుతాయనేది వేచి చూడాలి. ఏది ఏమైనా ఈ నిర్ణయం యువతలో కొత్త ఉత్సాహాన్ని నింపింది అనడంలో ఎలాంటి సందేహం లేదు.

మళ్లీ వల్లభనేనికి కోర్టు తిప్పలు

విజయవాడ, ఆగస్టు 3, గన్నవరం నియోజకవర్గ రాజకీయాల్లో మట్టి దోపిడీ వ్యవహారం తీవ్ర సంచలనం సృష్టిస్తోంది. గత ప్రభుత్వ కాలంలో జరిగిన అక్రమాలను ప్రస్తుత ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు బహిర్గతం చేయడం పెద్ద చర్చకు దారితీసింది. పోలవరం కుడి కాలువ మట్టి తవ్వకాలు, ప్రభుత్వ పనుల కాంట్రాక్టులలో సాగిన అవినీతిని ఆయన బయటపెట్టారు. మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీ పాలనలో జరిగిన ఈ దోపిడీపై విజిలెన్స్ నివేదికలు కూడా స్పష్టమైన నిజాలు వెల్లడించాయి. ఎలాంటి అనుమతులు లేకుండా కోట్ల విలువైన సహజ వనరులను తరలించారని ఆరోపణలు వస్తున్నాయి. నియోజకవర్గ ప్రజల ఆస్తులను కాపాడే బాధ్యతతోనే తాను ఈ నిజాలను బయటపెట్టానని యార్లగడ్డ గట్టిగా చెబుతున్నారు. ఈ పరిణామాలు స్థానిక రాజకీయాల్లో పెను మార్పులకు కారణం అవుతున్నాయి.అక్రమాలు బయటపడతాయనే భయంతో మాజీ ఎమ్మెల్యే వంశీ లీగల్ నోటీసుల మార్గాన్ని ఎంచుకున్నారు. తన పరువుకు భంగం కలిగిస్తున్నారంటూ ఆయన పంపుతున్న నోటీసులు కేవలం భయపెట్టే ప్రయత్నాలని కూటమి శ్రేణులు మండిపడుతున్నాయి. గతంలో అధికారాన్ని అడ్డుపెట్టుకుని సాగించిన అరాచకాలను ప్రజలు ఇంకా మరచిపోలేదు. ఇప్పుడు అధికారం కోల్పోయాక చట్టపరమైన ముసుగులో తప్పించుకోవాలని చూడటం సరికాదని విమర్శకులు అభిప్రాయపడుతున్నాయి. కోర్టుల ద్వారా భయపెట్టి నోరు మూయించవచ్చనే ఆలోచన కేవలం భ్రమేనని స్థానిక నాయకులు స్పష్టం చేస్తున్నారు. ప్రజలు ఇచ్చిన తీర్పును గౌరవించకుండా ఇలాంటి బెదిరింపులకు పాల్పడటం మాజీ ఎమ్మెల్యే రాజకీయ బలహీనతను స్పష్టంగా బయటపెడుతోంది.బెదిరింపులకు ఎట్టి పరిస్థితుల్లోనూ వెనకడుగు వేసే ప్రసక్తే లేదని ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు ధైర్యంగా ప్రకటిస్తున్నారు. చట్టబద్ధంగా ఏ వేదికపైనైనా ఈ దోపిడీని నిరూపించడానికి తాను సిద్ధంగా ఉన్నానని ఆయన తేల్చిచెప్పారు. కోర్టులకు వెళ్తే అసలు నిజాలు, మట్టి తవ్వకాలకు సంబంధించిన పక్కా ఆధారాలన్నీ బయటకు వస్తాయని ఆయన



ధీమా వ్యక్తం చేస్తున్నారు. ప్రజలు భారీ మెజారిటీతో గెలిపించింది నియోజకవర్గాన్ని ప్రక్షాళన చేయడానికే తప్ప ఇలాంటి లీగల్ నోటీసులకు భయపడటానికి కాదని స్పష్టం చేశారు. ప్రజాక్షేత్రంలోనే తేల్చుకోవడానికి సిద్ధంగా ఉన్నామని చెప్పడం ద్వారా ఆయన తన వట్టును నిరూపించుకుంటున్నారు. ఈ రాజకీయ పోరు రానున్న రోజుల్లో మరింత ముదిరే అవకాశం స్పష్టంగా కనిపిస్తోంది.గన్నవరం నియోజకవర్గ ప్రజలు గత ఐదేళ్ల పాలనలో జరిగిన అన్యాయాలను నిశితంగా గమనించారు. విమానాశ్రయం పరిసరాల్లో జరిగిన పనులలోనూ భారీ అవకతవకలు జరిగాయనే ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. రాయల్టీ చెల్లించకుండా తరలించిన వేలాది ట్రక్కుల మట్టి లారీలు రోడ్లను ధ్వంసం చేశాయని స్థానికులు ఆరోపిస్తున్నారు. యువత ఈ విషయాలను సోషల్ మీడియా వేదికగా విశ్లేషిస్తూ నిలదీస్తున్నారు. పాత తప్పులను కప్పిపుచ్చుకోవడానికి లీగల్ నోటీసులు పంపడం పట్ల ప్రజల్లో వ్యంగ్యమైన చర్చ నడుస్తోంది.

అభివృద్ధిని విస్మరించి కేవలం అక్రమ సంపాదన మీద దృష్టి పెట్టడం వల్లే నాయకులు ప్రజల విశ్వాసాన్ని కోల్పోయారని యువత భావిస్తున్నారు. ఈ పరిణామాలు రాబోయే రాజకీయ సమీకరణాలపై తీవ్ర ప్రభావం చూపనున్నాయి. మొత్తానికి గన్నవరం రాజకీయం ప్రస్తుతం అత్యంత రసవత్తరమైన దశకు చేరుకుంది. యార్లగడ్డ వెంకట్రావు దూకుడు వల్ల వంశీ వర్గంలో తీవ్ర ఆందోళన నెలకొంది. అవినీతిని అంతం చేసే వరకు విశ్రమించేది లేదనే నంకేతాలను ప్రస్తుత నాయకత్వం బలంగా ఇస్తోంది. సోషల్ మీడియా ట్రెండ్స్ ప్రకారం చూస్తే ఈ వివాదం ఇప్పట్లో చల్లారేలా కనిపించడం లేదు. ప్రజలు కూడా నిజాలు ఎటువైపు ఉన్నాయో స్పష్టంగా అర్థం చేసుకుంటున్నారు. రానున్న కాలంలో ఈ పోరు కోర్టుల ద్వారా ఏ మలుపు తిరుగుతుందో చూడాలి. గన్నవరం అభివృద్ధి సాధించాలంటే ఇలాంటి అక్రమాలపై నిరంతరం నిఘా అవసరమని మేధావులు అభిప్రాయపడుతున్నారు.

టీటీడీ ఫేక్ వెబ్‌సైట్ కలకలం..!

తిరుమల, ఆగస్టు 3, కలియుగ వైకుంఠం తిరుమల శ్రీవారి దర్శనం కోసం వేచి చూసే అమాయక భక్తులను టార్గెట్ చేస్తూ సైబర్ నేరగాళ్లు మరోసారి రెచ్చిపోయారు. తిరుమల తిరుపతి దేవస్థానం పేరుతో సరికొత్తగా ఒక నకిలీ వెబ్‌సైట్‌ను సృష్టించి సోషల్ మీడియాలో వైరల్ చేస్తున్నారు. అనే పేరుతో చలామణి అవుతున్న ఈ నకిలీ వెబ్‌సైట్ వ్యవహారం ప్రస్తుతం భక్తులలో తీవ్ర కలకలం రేపుతోంది. టీటీడీ అధికారిక వెబ్‌సైట్ ఏ విధంగా ఉంటుందో, అచ్చం అదే తరహా డిజైన్, రంగులు మరియు ఫోటోలను ఉపయోగించి సైబర్ కేటుగాళ్లు ఈ నకిలీ వెబ్‌సైట్‌ను రూపొందించడం గమనార్హం.ఈ నకిలీ వెబ్‌సైట్ ద్వారా శ్రీవారి ప్రత్యేక ప్రవేశ దర్శనం , వివిధ రకాల సేవా టికెట్లు మరియు తిరుమలలో వసతి గదుల బుకింగ్స్ పేరుతో భక్తులను నమ్మించి మోసగించడానికి నేరగాళ్లు ప్రయత్నిస్తున్నారు. టీటీడీ అధికారిక కోటా విడుదల కాని సమయంలో కూడా ఈ సైట్‌లో టికెట్లు అందుబాటులో ఉన్నట్లు చూపిస్తూ భక్తుల నుండి భారీగా డబ్బులు వసూలు చేసేందుకు వల విసిరారు. ఇంటర్నెట్‌లో నిజమైన సైట్ ఏదో తెలియక చాలా మంది భక్తులు ఈ ఫేక్ లింక్‌లను క్లిక్ చేసి తమ వ్యక్తిగత, బ్యాంకింగ్ వివరాలను నమోదు చేసి మోసపోయే ప్రమాదంలో పడ్డారు.ఈ నకిలీ వెబ్‌సైట్ ఉదంతంపై తిరుమల తిరుపతి దేవస్థానం అధికారులు తీవ్రంగా స్పందించారు. ఇలాంటి నకిలీ వెబ్‌సైట్లను భక్తులు ఎట్టిపరిస్థితుల్లోనూ నమ్మవద్దని, సోషల్ మీడియాలో వచ్చే ఫేక్ లింక్‌ల పట్ల అత్యంత అప్రమత్తంగా ఉండాలని గట్టి హెచ్చరికలు జారీ చేశారు. శ్రీవారి దర్శన టికెట్లు, లడ్డూలు లేదా వసతి గదుల బుకింగ్ కోసం కేవలం అధికారిక వెబ్‌సైట్ అయిన 'బిబిటవలజీబబిష్టజీనిజీఎబ.జీజూ.ణనీల.తిని' లేదా అధికారిక మొబైల్ యాప్‌ను మాత్రమే ఉపయోగించాలని స్పష్టం చేశారు. ఈ నకిలీ వెబ్‌సైట్‌ను నిర్వహిస్తున్న సైబర్ నేరగాళ్లపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతూ ఐటీ విభాగం పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు అధికారులు వెల్లడించారు.

కంచుకోటలో సవాళ్లు....

అనంతపురం, ఆగస్టు 3, ఉమ్మడి అనంతపురం జిల్లా ఒకప్పుడు తెలుగుదేశం పార్టీ కి కంచు కోటగా గుర్తింపు పొందింది. రాజకీయ పరిస్థితులు ఎలా మారినా ఈ ప్రాంతంలో పార్టీ తన ప్రభావాన్ని నిలబెట్టుకుంది. 2019 ఎన్నికల్లో రాష్ట్రవ్యాప్తంగా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ భారీ విజయాన్ని నమోదు చేసినప్పటికీ, హిందూపురం , ఉరవకొండ వంటి నియోజకవర్గాల్లో టీడీపీ గెలుపు సాధించింది. 2024 ఎన్నికల్లో కూడా జిల్లా వ్యాప్తంగా పార్టీ మరింత బలపడింది. అయితే ఇప్పుడు జిల్లాలో పార్టీ నాయకత్వం ఆశించినంత చురుకుగా కనిపించడం లేదనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.పార్టీకి చెందిన పలువురు సీనియర్ నాయకులు ఇటీవల రాజకీయ కార్యక్రమాల్లో పెద్దగా కనిపించడం లేదని కార్యకర్తల మధ్య చర్చ జరుగుతోంది. మంత్రి పదవులు లేదా ఇతర కీలక బాధ్యతలు ఆశించిన కొందరికి అవి దక్కకపోవడం, నామినేటెడ్ పోస్టుల భర్తీలో జాప్యం జరగడం వంటి అంశాలు ఈ పరిస్థితికి కారణమయ్యాయనే ప్రచారం ఉంది. అధికారంలో ఉన్నప్పటికీ నాయకులు సమన్వయంతో ముందుకు సాగకపోవడం పార్టీ శ్రేణుల్లో చర్చనీయాంశంగా మారింది.కొన్ని నియోజకవర్గాల్లో స్థానిక నాయకత్వం తమ తమ వర్గాలకే పరిమితమవుతోందనే అభిప్రాయాలు వినిపిస్తున్నాయి. దీంతో పార్టీ కార్యక్రమాలు ఒకే దిశగా సాగడం లేదని పరిశీలకులు చెబుతున్నారు. నాయకుల మధ్య సమన్వయం బలహీనంగా ఉండటం వల్ల కేడర్‌లో కూడా కొంత నిరుత్సాహం కనిపిస్తోందని స్థానికంగా చర్చ జరుగుతోంది.ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సూచించిన ఇంటింటికీ కార్యక్రమాన్ని జిల్లాలో అన్ని ప్రాంతాల్లో ఒకే స్థాయిలో అమలు చేయడం లేదనే వ్యాఖ్యలు వినిపిస్తున్నాయి. మంత్రి పయ్యావుల కేశవ్ ప్రాతినిధ్యం వహిస్తున్న ఉరవకొండ , కాల్వ శ్రీనివాసులు ప్రాతినిధ్యం వహిస్తున్న రాయదుర్గం నియోజకవర్గాల్లో ఈ కార్యక్రమం కొంత చురుకుగా సాగుతున్నప్పటికీ, మరికొన్ని ప్రాంతాల్లో మాత్రం ఆశించిన వేగం కనిపించడం లేదని పార్టీ వర్గాలే అంటున్నాయి.చాలా చోట్ల ఇంటింటికీ కార్యక్రమం కంటే సమావేశాలు, సమన్వయ చర్చలు, కార్యకర్తల నియామకాలపైనే ఎక్కువ దృష్టి పెట్టినట్లు తెలుస్తోంది. దీంతో ప్రజల్లో పార్టీ కార్యక్రమాల ప్రభావం తగ్గే అవకాశం ఉందని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.ఉమ్మడి అనంతపురం జిల్లాలో ఎక్కువ మంది సీనియర్ నాయకులు ఉండటం కూడా సమన్వయానికి సవాలుగా మారిందని అంటున్నారు. ప్రతి నాయకుడు తన రాజకీయ ప్రాధాన్యతను నిలబెట్టుకోవాలనే ప్రయత్నంలో ఉండటంతో కొన్ని చోట్ల అంతర్గత పోటీ పెరిగినట్లు కనిపిస్తోంది. ఎమ్మెల్యేలు, ఇతర ముఖ్య నేతల మధ్య అభిప్రాయ భేదాలు కూడా అప్పుడప్పుడు బయటపడుతున్నాయని సమాచారం.ముఖ్యంగా తాడిపత్రి, హిందూపురం , పెనుకొండ వంటి కీలక నియోజకవర్గాల్లో స్థానిక రాజకీయాలు మరింత ఆసక్తికరంగా మారాయి. ఈ పరిస్థితులను పార్టీ అధిష్ఠానం సమయానికి చక్కదిద్ది, నాయకత్వం మరియు కేడర్‌ను ఒకే వేదికపైకి తీసుకురాగలిగితే జిల్లా స్థాయిలో పార్టీ మరింత బలోపేతం అయ్యే అవకాశాలు ఉన్నాయని రాజకీయ వర్గాలు విశ్లేషిస్తున్నాయి.

పోతిన మహేష్ దారెటు...



విజయవాడ, ఆగస్టు 3,పోతిన మహేష్ ప్రస్తుతం వైసీపీలో క్రియాశీలకంగా పనిచేస్తున్న యువ నాయకుడు. విజయవాడ రాజకీయాల్లో ఎదగాలని ఆయన తీవ్రంగా ప్రయత్నిస్తున్నారు. పశ్చిమ నియోజకవర్గంలో ఆయనకు మంచి పట్టు ఉంది. జనసేన పార్టీ ద్వారా రాజకీయ ప్రయాణం ప్రారంభించారు. పవన్ కల్యాణ్ వీరాభిమానిగా గుర్తింపు పొందారు. ప్రస్తుతం ఆయన రాజకీయ భవితవ్యం సంకటంలో పడింది. గత ఎన్నికలలో పశ్చిమ నియోజకవర్గం నుంచి పోటీ చేయాలని ఆశించారు. కూటమి పొత్తులో భాగంగా ఈ స్థానం బీజేపీకి కేటాయించారు. దీంతో ఆయన తీవ్ర నిరాశకు గురయ్యారు. జనసేన పార్టీ వీడి వైసీపీలో చేరారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలోనూ ఆయనకు తగిన ప్రాధాన్యం దక్కడం లేదు. భవిష్యత్తు రాజకీయాలపై ఆయన మదనపడుతున్నారు.విజయవాడ పశ్చిమ సీటుపై పోతిన మహేష్ భారీ ఆశలు పెట్టుకున్నారు. గడచిన ఎన్నికలలో టికెట్ రాలేదు. ఇప్పుడు కూడా అదే సీటు కోరుకుంటున్నారు. అయితే వైసీపీలోనూ బలమైన నాయకులు ఉన్నారు. మాజీ మంత్రి వెల్లంపల్లి శ్రీనివాసరావు మళ్లీ అదే స్థానం ఆశిస్తున్నారు. దీంతో పోతిన మహేష్ పరిస్థితి క్లిష్టంగా మారింది. పార్టీ అధిష్టానం ఆయనకు గుంటూరు పార్లమెంట్ బాధ్యతలు అప్పగించింది. ఆ బాధ్యతల పట్ల ఆయన పెద్దగా ఆసక్తి చూపడం లేదు. తనకు పశ్చిమ నియోజకవర్గ ఇంచార్జ్ పదవి కావాలని కోరుతున్నారు. పార్టీ పెద్దలు ఆయన డిమాండ్ పట్టించుకోవడం లేదు. సొంత పార్టీలో తగిన గుర్తింపు లభించక సతమతమవుతున్నారు.వైసీపీలో తగిన ప్రాధాన్యం దక్కకపోవడంతో జనసేన నుంచి సంకేతాలు వస్తున్నట్లు ప్రచారం జరుగుతోంది. పోతిన కోసం జనసేన తలుపులు తెరిచే ఉన్నాయని ఆ పార్టీ నాయకులు చెబుతున్నారు. ఆయనను తిరిగి పార్టీలోకి ఆహ్వానించే ప్రయత్నాలు జరుగుతున్నట్లు సమాచారం. అయితే గతంలో పవన్ కల్యాణ్ కుటుంబంపై పోతిన తీవ్ర విమర్శలు చేశారు. ఈ పరిణామం జనసేనలోని కొందరికి నచ్చడం లేదు. ఆయనను మళ్లీ పార్టీలో చేర్చుకోవడాన్ని కొందరు వ్యతిరేకిస్తున్నారు. పార్టీలో ఆయనకు స్థానం దక్కడం కష్టమని కొందరు నేతలు భావిస్తున్నారు. ఈ రాజకీయ పరిణామాలు ఆయనను తీవ్ర గందరగోళంలో నెట్టేశాయి.ప్రస్తుత రాజకీయ పరిస్థితులు గమనిస్తే పోతిన మహేష్ అడకత్తెరలో చెక్కపడ్డ చందంగా మారారు. వైసీపీలో ఉంటే పశ్చిమ సీటు దక్కేలా లేదు. జనసేనకు వెళితే గత విమర్శల కారణంగా వ్యతిరేకత ఎదురవుతోంది. రెండు పార్టీల మధ్య నలిగిపోతున్న ఆయన భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారింది. విజయవాడ రాజకీయాల్లో తన స్థానం సుస్థిరం చేసుకోవాలని ఆయన తపన పడుతున్నారు. కానీ పరిస్థితులు ఆయనకు అనుకూలంగా మారడం లేదు. అనుచరులు మాత్రం ఆయన ఏ నిర్ణయం తీసుకుంటారో అని ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. సరైన సమయంలో సరైన నిర్ణయం తీసుకోకపోతే మరింత నష్టపోవాల్సి వస్తుంది.రాజకీయ ప్రయోజనాలు నెరవేరక పోవడంతో పోతిన మహేష్ తీవ్ర మానసిక ఒత్తిడి ఎదుర్కొంటున్నారు. ప్రత్యర్థుల వ్యూహాల కారణంగా ఆయన నియోజకవర్గంలో ఇబ్బంది పడుతున్నారు. ప్రజల్లోకి వెళ్దామంటే స్పష్టమైన హామీలు కరువయ్యాయి. భవిష్యత్తు కార్యాచరణపై సన్నిహితులతో చర్చిస్తున్నారు. ఏ పార్టీలో కొనసాగాలనేదానిపై త్వరలోనే స్పష్టత ఇస్తారని ప్రచారం జరుగుతోంది. విజయవాడ రాజకీయ సమీకరణాలు వేగంగా మారుతున్నాయి. ఈ తరుణంలో ఆయన ఎలాంటి అడుగులు వేస్తారో చూడాలి. మొత్తంగా ఆయన రాజకీయం అత్యంత కీలకమైన మలుపు తిరిగింది.

పరారీలో వైసీపీ నేతలు

ఏలూరు, గుంటూరు, ఆగస్టు 3, ఆంధ్రప్రదేశ్‌లో చట్టం తన పని తాను చేసుకుపోతుంటే.. వైఎస్సార్‌సీపీ నేతలలో కనిపిస్తున్న భయం, ఆందోళన రాజకీయ వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారింది. గతంలో అధికారంలో ఉన్నప్పుడు చెలరేగిపోయి కేసులు మూటగట్టుకున్న నాయకులు.. ఇప్పుడు విచారణను ఎదుర్కొనే ధైర్యం లేక చాంతాడంత పొడవునా పరారీలో ఉంటున్నారు. ఎక్కువ మంది కొత్త కేసుల్లోనే ఇరుక్కుంటున్నారు. కనిపించకుండా పోతున్నారు. మాజీ మంత్రి కారుమూరి నాగేశ్వరరావుకు మద్యం రవాణా టెండర్ల అక్రమాల కేసులో సుప్రీంకోర్టు నుంచి ముందస్తు బెయిల్ రాక తీవ్ర షాక్ తగలడం, చింతాడ రవికుమార్, గుంటూరు తూర్పు మాజీ ఎమ్మెల్యే ముస్తఫా వంటి వారు ఎక్కడ ఉన్నారో తెలియక అజ్ఞాతంలోకి వెళ్లిపోవడం ఈ సిరీస్‌లో తాజా పరిణామాలు. తమ్మినేని వంటి కొందరు నేతలు అత్యంత ప్రయాస పడి మధ్యంతర బెయిల్ తెచ్చుకుంటుంటే.. మిగిలిన వారంతా పోలీసుల భయంతో దిక్కుతోచని స్థితిలో నక్కి నక్కి బతుకుతున్నారు.అసలు ఇక్కడ విచిత్రమేమిటంటే.. పోలీసులు వీరిని అరెస్ట్ చేయడానికి పెద్దగా ప్రత్యేక వేట ఏమీ సాగించడం లేదు. అయినప్పటికీ, తమ అక్రమాలు ఎక్కడ వెలుగులోకి వస్తాయోనన్న భయంతో ఫోన్లు కూడా వాడకుండా, రహస్య స్థావరాల్లో దాక్కుంటూ నేతలే సొంతంగా నరకం అనుభవిస్తున్నారు. ఈ ఆధునిక డిజిటల్ యుగంలో ఫోన్ లేకుండా, పరివారానికి దూరంగా, నిరంతరం పోలీసుల సైరన్ వినపడితే ఉలిక్కిపడుతూ అజ్ఞాతంలో గడపడం ఏ రాజకీయ నాయకుడికైనా తీవ్రమైన మానసిక వేదన. ముందస్తు బెయిల్ ఇప్పించాలంటూ కోర్టుల చుట్టూ లాయర్లతో పిటిషన్లు వేయిస్తూ, రోజులు లెక్కిస్తూ బతకడం కంటే పెద్ద శిక్ష మరొకటి ఉండదు.వైసీపీ నాయకత్వం గానీ, ఈ పరారీలో ఉన్న నేతలు గానీ అర్థం చేసుకోవాల్సిన ప్రధానమైన అంశం ఒకటుంది. సాంకేతిక పరిజ్ఞానం ఇంతగా అభివృద్ధి చెందిన ఈ రోజుల్లో నిందితులు ఎంతకాలం పారిపోగలరు? ఎక్కడో ఒకచోట ఫోన్ వాడినా, డిజిటల్ ట్రాన్సాక్షన్ చేసినా లేదా మూడో వ్యక్తితో మాట్లాడినా పోలీసులు సులభంగా ట్రాప్ చేయగలరు. అసాధ్యమనే విషయాన్ని గుర్తించకుండా, కోర్టులు ముందస్తు బెయిల్ ఇచ్చే వరకు అజ్ఞాతంలో ఉంటామనడం కేవలం స్వయంకృతాపరాధమే.నిజానికి చట్టాన్ని గౌరవించి ధైర్యంగా వెళ్లి పోలీసుల ముందు లొంగిపోతే .. మహా అయితే రిమాండ్‌కు పంపి జైలులో పెడతారు.

స్పోర్ట్స్ న్యూస్

కామన్వెల్త్ గేమ్స్: ఏకంగా 8 స్వర్ణాలు.. భారత్ పతక వేటలో మహిళలదే ఆధిపత్యం



కామన్వెల్త్ గేమ్స్ 2026 సంగ్రామం ముగిసింది. గ్లాస్గో వేదికపై భారత మహిళా అథ్లెట్లు అద్భుతం చేశారు. 13 స్వర్ణాలు, 17 రజతాలు, 9 కాంస్యాలతో మొత్తంగా 39 పతకాలు సాధించిన భారత్.. పట్టికలో నాలుగో స్థానంలో నిలిచింది. అయితే భారత్ సాధించిన 13 స్వర్ణాల్లో 8 గోల్డ్ మెడల్స్ మహిళా అథ్లెట్ల ఖాతాలోనే చేరడం విశేషం. అంతర్జాతీయ వేదికపై జాతీయ గీతం మార్మోగిన ప్రతిసారీ పతక పోడియాలపై మహిళలే ఎక్కువగా కనిపించారు. వెయిట్ లిఫ్టింగ్, బాక్సింగ్, జుడో, పారా అథ్లెటిక్స్.. ఇలా విభిన్న విభాగాల్లో భారత మహిళలు సత్తా చాటి దేశానికి గర్వకారణంగా నిలిచారు.వెయిట్ లిఫ్టింగ్‌లో మీరాబాయ్ చాను, జుడోలో అస్మితా డే, పారా అథ్లెటిక్స్‌లో షర్మిలా, బాక్సింగ్‌లో ప్రీతి పవార్, జైస్మిన్ లాంబోరియా సాక్షి చౌదరి, ప్రియా ఘంఘాస్, అరుంధతీ చౌదరి.. ఇలా గ్లాస్గో భారత మహిళలు బంగారు పతకాలతో తళుక్కుమన్నారు. అయితే వీరి ప్రయాణమేమీ అంత సులభంగా సాగలేదు. ఎన్నో ఒడిదొడుకులు, విమర్శలు అన్నింటినీ ఎదుర్కొని అంతర్జాతీయ స్థాయి వరకు ఎదిగారు. ప్రీతి పవార్ రెజ్లింగ్ నేపథ్యం ఉన్న కుటుంబం నుంచి వచ్చి బాక్సింగ్‌లో రాణించింది. హర్జిందర్ కౌర్ పాఠశాలకు సైకిల్‌పై వెళ్లి, సాయంత్రం పొలంలో తండ్రికి సాయం చేస్తూనే అంతర్జాతీయ స్థాయికి చేరుకుంది. షర్మిలా దన్‌ఖడ్.. వైకల్యాన్ని, గృహహింసను అధిగమించి 40 ఏళ్ల వయసులో పసిడి నెగ్గింది. సీమా కళిరామన్ బిడ్డకు జన్మనిచ్చిన 11 నెలలకే ప్రాక్టీస్‌కు దిగింది. భర్త అండతో కాంస్య పతకం సాధించింది. జ్ఞానేశ్వరి యాదవ్.. పీరియడ్స్ తొలిరోజే నొప్పిని బరిస్తూ 199 కిలోల బరువు ఎత్తి రజతం సాధించింది. ఇలా ఒక్కొక్కరిదీ ఒక్కో కథ. కష్టాల సాగరాన్ని దాటి కలల ప్రపంచాన్ని కళ్ల ముందుకు రప్పించుకున్న మహిళల విజయగాథ! ఈ అథ్లెట్ల ప్రయాణం ఎంతో మందికి స్ఫూర్తి.ఒకప్పుడు అంతర్జాతీయ వేదికపై ఒక మహిళ స్వర్ణం గెలవడం అంటే చాలా అరుదైన విషయం. కానీ ఇప్పుడు రోజులు మారాయి. అన్ని విభాగాల్లో తామేమీ తక్కువ కాదని నిరూపిస్తోన్న మహిళలు.. క్రీడా రంగంలోనూ రాణిస్తున్నారు. అంతర్జాతీయ వేదికపై పతకాల పంట పండిస్తున్నారు. కామన్వెల్త్ గేమ్స్ 2026లో భారత్ 13 పసిడి పతకాలు గెలిస్తే.. అందులో 8 స్వర్ణాలు మహిళలే సాధించడం విశేషం. గ్లాస్గోలో సాధించిన ఈ విజయాలు కేవలం పతకాల లెక్క మాత్రమే కాదు.. భారత మహిళా క్రీడల ఎదుగుదలకు, వారి పోరాట స్ఫూర్తికి ప్రతీకగా నిలిచాయి.

కామన్వెల్త్ క్రీడల్లో భారత మహిళల పతకాలు..

స్వర్ణం(8): మీరాబాయి చాను (వెయిట్ లిఫ్టింగ్), షర్మిలా దన్‌ఖడ్(పారా అథ్లెటిక్స్), అస్మితా డే(జుడో), ప్రీతి పవార్, జైస్మిన్ లాంబోరియా, సాక్షి చౌదరి, ప్రియా ఘంఘాస్, అరుంధతి చౌదరి (బాక్సింగ్)రజతం (5): హర్జిందర్ కౌర్ (వెయిట్ లిఫ్టింగ్), లవ్లీనా (బాక్సింగ్), రూపాల్ (400 మీటర్లు), నికితా ధ్యాని (5,000 మీటర్లు), జ్ఞానేశ్వరి యాదవ్(వెయిట్ లిఫ్టింగ్)కాంస్యం (4): సీమ కళిరామన్ (డిస్కస్ త్రో), నికితా (1,500 మీటర్లు), సోనియా బైష్యా (వెయిట్ లిఫ్టింగ్), లిషా దాస్ (పారా ట్రాక్ సైక్లింగ్)

శ్రీలంకతో టెస్టు సిరీస్: బుమ్రా ఔట్.. ఆకిబ్ నబీకి ఛాన్స్

శ్రీలంకతో ఆగస్టు 15 నుంచి ప్రారంభమయ్యే రెండు టెస్టుల సిరీస్‌కు ముందు టీమిండియాకు భారీ ఎదురుదెబ్బ తగిలింది. స్టార్ పేసర్ జస్‌ప్రీత్ బుమ్రా గాయం కారణంగా సిరీస్‌కు దూరమైనట్లు బీసీసీఐ సోమవారం ప్రకటించింది. ఇంగ్లండ్‌తో వన్డే సిరీస్ సందర్భంగా మోకాలికి తగిలిన గాయం నుంచి బుమ్రా ఇంకా పూర్తిగా కోలుకోకపోవడంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపింది. బుమ్రా స్థానంలో జమ్ముకశ్మీర్‌కు చెందిన యువ పేసర్ ఆకిబ్ నబీని ఎంపిక చేసినట్లు బీసీసీఐ వెల్లడించింది. దీంతో నబీకి తొలిసారి భారత సీనియర్ జట్టులో చోటు దక్కింది. జమ్ముకశ్మీర్ నుంచి పర్వేజ్ రసూల్, ఉమ్రాన్ మాలిక్ తర్వాత భారత సీనియర్ జట్టుకు ఎంపికైన మూడో క్రికెటర్‌గా నబీ నిలిచాడు.29 ఏళ్ల నబీ గత రెండు రంజీ సీజన్లలో మొత్తం 104 వికెట్లు వడగొట్టి ఆకట్టుకున్నాడు. ముఖ్యంగా 2025-26 సీజన్‌లో 60 వికెట్లు తీసి జమ్ముకశ్మీర్‌కు తొలి రంజీ ట్రోఫీ అందించడంలో కీలక పాత్ర పోషించాడు. ఇటీవల శ్రీలంకలో పర్యటించిన ఇండియా-ఏ జట్టు తరఫున కూడా రెండు ఫస్ట్‌క్లాస్ మ్యాచ్‌ల్లో ఆరు వికెట్లు సాధించి సెలెక్టర్ల దృష్టిని ఆకర్షించాడు. ఐపీఎల్-2026లో ఢిల్లీ క్యాపిటల్స్ తరఫున కూడా ప్రాతినిధ్యం వహించాడు.మరోవైపు, బుమ్రా మోకాలిలో వాపు తొలుత ఊహించిన దాని కంటే తీవ్రంగా ఉండటంతో బెంగళూరులోని బీసీసీఐ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ వైద్య బృందం అతడిని త్వరగా అంతర్జాతీయ క్రికెట్‌లోకి దింపకూడదని నిర్ణయించినట్లు సమాచారం. రాబోయే వరుస సిరీస్‌లను దృష్టిలో పెట్టుకుని ఈ జాగ్రత్త తీసుకున్నట్లు తెలుస్తోంది. ఇదిలా ఉంటే, బ్యాటర్ సాయి సుదర్శన్ కూడా గాయం నుంచి కోలుకుంటున్న నేపథ్యంలో అతని ఎంపిక ఫిట్‌నెస్ క్లియరెన్స్‌పై ఆధారపడి ఉంటుందని బీసీసీఐ స్పష్టం చేసింది. శ్రీలంక-భారత్ తొలి టెస్టు ఆగస్టు 15 నుంచి గాలే వేదికగా ప్రారంభం కానుంది.



టీమిండియా మాజీ కోచ్ దిలీప్ భావోద్వేగభరితమైన లేఖ

భారత పురుషుల క్రికెట్ జట్టుతో తనకున్న ఐదేళ్ల సుదీర్ఘ అనుబంధానికి తెరపడటంతో ఫీల్డింగ్ కోచ్ టి. దిలీప్ తీవ్ర భావోద్వేగానికి గురయ్యారు. 2021 నవంబర్‌లో జట్టులో చేరిన హైదరాబాద్‌కు చెందిన దిలీప్ కాంట్రాక్ట్ ముగియడంతో తన పదవి నుంచి వైదొలిగారు. అతడి ఆయన స్థానంలో శుభదీప్ ఘోష్ నూతన ఫీల్డింగ్ కోచ్‌గా బాధ్యతలు స్వీకరించారు. ఆగస్టు 15 నుంచి శ్రీలంకతో జరగనున్న రెండు మ్యాచ్‌ల సిరీస్‌కు ఘోష్ జట్టుతో కలిసి కానున్నారు.ఈ సందర్భంగా దిలీప్ సోషల్ మీడియా వేదికగా ఒక సుదీర్ఘ సందేశాన్ని పంచుకున్నారు. ‘ టీమిండియా ఫీల్డింగ్ కోచ్ గా ఈ ఐదేళ్ల అనుభూతిని మాటల్లో వర్ణించడం చాలా కష్టం. భారత జట్టులోకి అడుగుపెట్టినప్పుడు నిబద్ధతతో పనిచేయడమే లక్ష్యంగా పెట్టుకున్నాను. నాకు ఇష్టమైన ఆటలో ఫీల్డింగ్ ద్వారా దేశం కోసం నా వంతు పాత్ర పోషించినందుకు ఎంతో గర్విస్తున్నాను’ అని ఆయన పేర్కొన్నారు.2023 వన్డే ప్రపంచకప్ సమయంలో డ్రెస్సింగ్ రూమ్‌లో మ్యాచ్ అనంతరం ఇచ్చే ‘ఫీల్డింగ్ మెడల్’ సంప్రదాయాన్ని ప్రారంభించి ఆటగాళ్లలో సరికొత్త ఉత్సాహాన్ని నింపిన ఘనత దిలీప్‌కే దక్కుతుంది. ఈ సంప్రదాయం క్రీడాకారుల్లో విపరీతమైన పోటీతత్వాన్ని, నవ్వులను నింపిందని, ఈ జ్ఞాపకాలు తన గుండెల్లో ఎప్పటికీ నిలిచిపోతాయని దిలీప్ గుర్తుచేసుకున్నారు.దిలీప్ హయాంలో భారత్ రెండు టీ20 ప్రపంచకప్‌లు (2024, 2026), ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ (2025), రెండు ఆసియా కప్‌లు (2023, 2025) గెలవడంతో పాటు వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్, వన్డే ప్రపంచకప్ (2023)లలో రన్నరప్‌గా నిలిలిచింది. ఈ విజయాలు తన జీవితంలో మర్చిపోలేనివంటూ భావోద్వేగానికి గురయ్యారు. బీసీసీఐ (ఃఅఅఎ)తో పాటు మాజీ హెడ్ కోచ్ రాహుల్ ద్రవిడ్, ప్రస్తుత కోచ్ గౌతమ్ గంభీర్, మాజీ కెప్టెన్లు రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ, సూర్యకుమార్ యాదవ్‌తో పాటు ఇతర మద్దతు బృందానికి దిలీప్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఐదేళ్ల పాటు బ్లూ జెర్సీ ధరించడం తనకు లభించిన గౌరవమని ముగించారు.



రియాలిటీ షోలో మెరిసిన టీమిండియా బౌలింగ్ కోచ్..



భారత పురుషుల క్రికెట్ జట్టు ఫాస్ట్ బౌలింగ్ కోచ్, దక్షిణాఫ్రికా మాజీ స్టార్ పేసర్ మోర్నీ మోర్కెల్ వినోద రంగంలో సరికొత్త అవతారమెత్తి అందరినీ ఆశ్చర్యపరిచాడు. ప్రముఖ దర్శకుడు రోహిత్ శెట్టి వ్యాఖ్యాతగా వ్యవహరిస్తున్న ‘ఖత్రోన్ కే ఖిలాడీ’ రియాలిటీ షో 15వ సీజన్‌లో మోర్కెల్ ప్రత్యేక అతిథిగా మెరిశాడు. ఈ ఆగస్టు 1న ప్రారంభమైన ఈ షోలో మోర్కెల్ ఎంట్రీ ఇవ్వడం అభిమానులను విశేషంగా ఆకట్టుకుంది. దీనికి సంబంధించిన ప్రోమోను షో నిర్వాహకుల రిలీజ్ చేశారు.ఈ సీజన్ మొదటి ఎపిసోడ్‌లోనే రోహిత్ శెట్టి పోటీదారులకు మోర్కెల్‌ను పరిచయం చేస్తూ, రాబోయే సవాలు ఎంత కఠినంగా ఉండబోతోందో హెచ్చరించాడు. ఇందులో భాగంగా మోర్కెల్ విసిరే బుల్లెట్ లాంటి బంతులను క్యాచ్ పట్టడమే కంటెస్టెంట్లకు ఇచ్చిన ప్రధాన స్టంట్. ఈ టాస్క్‌లో మోర్కెల్ గంటకు 140 నుంచి 150 కిలోమీటర్ల వేగంతో బౌలింగ్ చేశాడు. రాకెట్ వేగంతో బంతులు విసిరిన మోర్కెల్ కంటెస్టెంట్లకు చెమటలు పట్టించాడు.ఇక అతడి కెరీర్ విషయానికి వస్తే... సౌతాఫ్రికా తరఫున 86 టెస్టులు, 117 వన్డేలు, 44 టి20 మ్యాచ్‌లలో ప్రాతినిధ్యం వహించాడు. అంతర్జాతీయంగా మొత్తం 544 వికెట్లు తీసిన మోర్కెల్.. తన కెరీర్‌లో ఎక్కువ బౌన్స్, వేగంతో బంతులు వేసి బ్యాటర్లను భయపెట్టేవాడు. ‘ఖత్రోన్ కే ఖిలాడీ’ రియాలిటీ షోను సౌతాఫ్రికాలోని కేప్‌టౌన్‌లో చిత్రీకరించారు. ఈ తాజా సీజన్‌లో, రోహిత్ శెట్టి పర్యవేక్షణలో కంటెస్టెంట్లు భయానక స్టంట్లు చేస్తుండగా, మోర్కెల్ తన బౌలింగ్‌తో షోలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచాడు.

మూడేళ్లుగా స్వర్ణానికి దూరం.. నీరజ్ చోప్రా కెరీర్ దారెటు?



నీరజ్ చోప్రా.. ఒకప్పుడు అంతర్జాతీయ వేదికపై బరిలోకి దిగాడంటే స్వర్ణం ఖాయమైపోయే అని అభిమానులు అనుకునేవారు. కానీ ఇప్పుడు ఈ జావెలిన్ త్రో స్టార్ గోల్డెన్ మెడల్‌ను ముద్దాడి మూడేళ్లు గడిచిపోయింది. దీంతో అతడి కెరీర్ స్తబ్దతకు చేరిందా? లేక ప్రపంచ స్థాయి పోటీ మరింత పెరిగిందా? అనే చర్చ అథ్లెటిక్స్ వర్గాల్లో సాగుతోంది. ఓ వైపు గాయాలు వేధించడంతో నీరజ్ చోప్రా.. కాస్త ఫామ్ కోల్పోయాడంటూ అభిమానులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.2016 దక్షిణాసియా క్రీడల్లో స్వర్ణంతో అంతర్జాతీయ ప్రయాణం ప్రారంభించిన నీరజ్.. ఆ తర్వాత వెనక్కి తిరిగి చూసుకోలేదు. 2017 ఆసియా అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్, 2018 కామన్వెల్త్ గేమ్స్, ఆసియా క్రీడలు, టోక్యో ఒలింపిక్స్‌లలో వరుసగా బంగారు పతకాలు సాధించి భారత ‘గోల్డెన్ బాయ్’గా గుర్తింపు పొందాడు. అయితే 2023 ఆసియా క్రీడల్లో స్వర్ణం గెలిచిన తర్వాత అతడు ఒక్క అంతర్జాతీయ టోర్నీలోనూ బంగారు పతకం అందుకోలేకపోయాడు.పారిస్ ఒలింపిక్స్‌లో 89.45 మీటర్ల త్రోతో రజత పతకం సాధించిన నీరజ్.. పాకిస్థాన్‌కు చెందిన అర్షద్ నదీమ్ ఒలింపిక్ రికార్డు (92.97 మీటర్లు)తో స్వర్ణం గెలవడంతో రెండో స్థానంతో సరిపెట్టుకున్నాడు. అనంతరం మరో అంతర్జాతీయ పోటీలో నాలుగో స్థానంలో నిలవగా, తాజాగా గ్లాస్గో కామన్వెల్త్ గేమ్స్‌లో సీజన్ అత్యుత్తమ ప్రదర్శన (85.83 మీటర్లు) చేసినప్పటికీ పసిడి దక్కలేదు. శ్రీలంక అథ్లెట్ రమేశ్ పతిరాగే (89.75 మీటర్లు) స్వర్ణ పతకం గెలవడంతో నీరజ్.. రజత పతకానికే పరిమితమయ్యాడు.అయితే నీరజ్ ఫామ్ తగ్గిందని చెప్పేందుకు గణాంకాలు కూడా అంగీకరించడం లేదు. 2025 దోహా డైమండ్ లీగ్‌లో తొలిసారి 90 మీటర్ల మార్క్‌ను దాటి 90.23 మీటర్ల త్రోతో జాతీయ రికార్డు నెలకొల్పాడు. అతడి టెక్నిక్, సామర్థ్యంలో పెద్దగా మార్పు లేకపోయినా ప్రపంచ జావెలిన్ స్థాయి అమాంతం పెరిగింది. పాకిస్థాన్, శ్రీలంక, గ్రెనెడా వంటి దేశాల అథ్లెట్లు కూడా ఇప్పుడు 90 మీటర్లకు చేరువలో నిలుస్తున్నారు. నీరజ్ ఇప్పటికీ ప్రపంచంలో అత్యంత నిలకడైన జావెలిన్ త్రోయర్లలో ఒకడు. అయితే గత విజయాలే ఇప్పుడు అతనిపై భారీ అంచనాలు పెంచాయి. గోల్డ్ కాకపోతే అది వైఫల్యంగా భావించే పరిస్థితి ఏర్పడింది. గాయాల నుంచి పూర్తిగా కోలుకుని, మరింత స్థిరమైన ప్రదర్శన చేస్తే రజతాలను మళ్లీ స్వర్ణాలుగా మార్చే సత్తా నీరజ్‌కు ఉందని క్రీడా విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

బుమ్రా కాదు.. అర్ష్‌దీప్ సింగ్‌కు నచ్చిన టాప్-5 బౌలర్లు వీరే!

భారత స్టార్ పేసర్ అర్ష్‌దీప్ సింగ్ తనకు నచ్చిన టాప్-5 భారత బౌలర్ల జాబితాను వెల్లడించాడు. అయితే ఆధునిక క్రికెట్‌లో అత్యుత్తమ బౌలర్లలో ఒకడిగా గుర్తింపు పొందిన స్టార్ పేసర్ జస్ప్రీత్ బుమ్రాకు ఈ జాబితాలో చోటు లేకపోవడం గమనార్హం. అయితే ఓ యూట్యూబ్ ఛానెల్‌లో మాట్లాడిన అర్ష్‌దీప్.. పలు ఆసక్తికర విషయాలు పంచుకున్నాడు.తన వ్యక్తిగత అభిరుచి కారణంగా స్టార్ బౌలర్ భువనేశ్వర్ కుమార్‌ను టాప్ ప్లేస్‌లో ఉంచినట్లు అర్ష్‌దీప్ తెలిపాడు. ‘భువీ భాయ్ అంటే నాకు ఎంతో ఇష్టం. కొత్త బంతితో ఆయన బౌలింగ్ చేస్తే కనులవిందుగా అనిపిస్తుంది. అందుకే టాప్-5లో ఫస్ట్ ప్లేస్ భువీ భాయ్‌కే ఇస్తా. ఏ పిచ్‌పై అయినా బంతిని సీమ్ చేయగల సామర్థ్యం మహ్మద్ షమీకి ఉంది. ఆయన సీమ్ ప్రజెంటేషన్ అసాధారణం. షమీ భాయ్ రెండో స్థానంలో ఉంటారు. మూడు, నాలుగో స్థానాల్లో కుల్‌దీప్ యాదవ్, యుజ్వేంద్ర చాహల్ ఉంటారు. కుల్‌దీప్ అరుదైన ఎడమచేతి చైనామన్ స్పిన్నర్. చాహల్‌తో పంజాబ్ జట్టులో కలిసి ఆడుతున్నాను. అతని వికెట్ల రికార్డు అద్భుతంగా ఉంది. ఐదో స్థానంలో రవిచంద్రన్ అశ్విన్ ఉంటారు. అశ్విన్ భాయ్‌ను చివర్లో ఉంచాలని లేదు. కానీ స్పేస్ ఎక్కువ లేకపోవడం వల్ల ఐదో స్థానంలో పెట్టాల్సి వచ్చింది. ఐపీఎల్‌లో పంజాబ్ తరఫున నా తొలి కెప్టెన్ ఆయనే. ఆఖరి స్థానంలో ఎంపిక చేసినందుకు ఆయనకు వ్యక్తిగతంగా క్షమాపణ చెబుతా’ అంటూ అర్ష్‌దీప్ సింగ్ సరదాగా స్పందించాడు. అయితే జస్ప్రీత్ బుమ్రా వంటి దిగ్గజ పేసర్‌కు అర్ష్‌దీప్ జాబితాలో చోటు దక్కకపోవడంతో సోషల్ మీడియాలో చర్చకు దారితీసింది.



పేరుకుపోయిన చెత్త- ఆందోళనలో ప్రజలు-అధికారులకు వినతి

జహీరాబాద్ ఆగస్ట్ 3: జహీరాబాద్ మున్సిపల్ పరిధిలోని వార్డు 31 నల్సబ్ మొహాలలో ఇళ్ళ ముందు చెత్త పేరుకుపోయింది. దింతో పందులు, దోమలు అధికమై దుర్గంధం వెదజల్లుతోంది. వార్డు ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వర్షాలు పడుతుండటంతో కష్టాలు మరింత అధికం అయ్యాయి. అనారోగ్యల బారిన ప్రజలు పడకముందే పేరుకుపోయిన చెత్తను తొలగించాలని విజ్ఞప్తి చేస్తూ సోమవారం వార్డుకు చెందిన పలువురు మున్సిపల్ అధికారులకు వినతి పత్రం సమర్పించారు. చెత్తను తొలగించి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని, భవిష్యత్తులో అక్కడ చెత్త వేయకుండా హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేసి, నిబంధనలు ఉల్లంఘించే వారిపై చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి పత్రంలో కోరారు. అలాగే స్థానికులకు తాగునీటి సౌకర్యం కల్పించేందుకు పబ్లిక్ వాటర్ ట్యాప్ ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు.ఫిర్యాదును స్వీకరించిన



మున్సిపల్ అధికారులు సమస్యను పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో సోమ అనిల్, కౌలాస్ మహదేవ్, శంకర్. రవి .శ్రీకాంత్. అజయ్, ఎండీ ఫైయాజ్, సాయి తదితరులు పాల్గొన్నారు.

రేగా కాంతారావు పై అసత్య ఆరోపణలు తీవ్రంగా ఖండించిన మణుగూరు బిఆర్ఎస్ పార్టీ నాయకులు

భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి ఆగస్టు 03 తెలంగాణ పవర్ : బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు, పినపాక మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు ఎదుగుదలను చూసి ఓర్వలేక ఎదుర్కోలేక ఆయనపై అక్రమ కేసులు బనాయించడం పట్ల మణుగూరు మండల బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు తీవ్రంగా ఖండించాయి. సోమవారం పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ..కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రజా సమస్యలను పక్కన బెట్టి ప్రజా నాయకునిగా పేరున్న రేగా కాంతారావును విమర్శించే పనిలోనే ఉన్నారన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా కాలం వెళ్లదీస్తున్న క్రమంలో ప్రజల పక్షాన నిలబడి ప్రభుత్వాన్ని ప్రశ్నించే బీఆర్ఎస్ నాయకులను ఏ విధంగా ఏ కేసులో ఇరికిద్దామా అనే కుటిల రాజకీయాలకు పాల్పడే కాంగ్రెస్ ప్రభుత్వానికి త్వరలోనే ప్రజలు బుద్ధి చెబుతారన్నారు.ప్రభుత్వం అమలు చేస్తానని చెప్పిన ఆరు గ్యారంటీలను అమలు చేసేవరకు వదిలే ప్రసక్తే లేదన్నారు.కాంగ్రెస్ నాయకులు చిల్లర రాజకీయాలు మానుకుని



ప్రజా సమస్యలపై దృష్టి పెట్టాలన్నారు.రోజు రోజుకీ ప్రజా మద్దతు పెరుగుతున్న మా నాయకుడు రేగా కాంతారావుపై అసత్య ప్రచారాలు అక్రమ కేసుల వెనుక ఎవరి హస్తం ఉందో త్వరలోనే బహిర్గతమౌతుందన్నారు. సమావేశంలో నాయకులు టిఆర్ఎస్ పార్టీ తాజా మాజీ మండల అధ్యక్షులు సొసైటీ చైర్మన్ కుర్రి నాగేశ్వరరావు, పట్టణ తాజా మాజీ అధ్యక్షులు కుంట లక్ష్మణ్, వట్టం రాంబాబు,ఎడ్ల శ్రీనివాస్,అడపా అప్పారావు,ముద్దంగుల కృష్ణ,ఆవుల నరసయ్య,శ్రీను,మౌలానా,తడికమల్ల ప్రభుదాస్ తదితరులు పాల్గొన్నారు.

పోషక అభియాన్‌లో భాగంగా తల్లిపాల వారోత్సవాలను పకడ్బందీగా నిర్వహించాలి

నాగర్ కర్నూల్ (తెలంగాణ పవర్) ఆగస్టు : 3 : అవగాహన కార్యక్రమాల ద్వారా ప్రతి కుటుంబానికి తల్లిపాల ప్రాధాన్యతను చేరవేయాలి, జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్

పోషక అభియాన్‌లో భాగంగా జిల్లావ్యాప్తంగా నిర్వహిస్తున్న ప్రపంచ తల్లిపాల వారోత్సవాలను అత్యంత ప్రణాళికాబద్ధంగా, సమర్థవంతంగా నిర్వహించాలని, తల్లిపాలతో శిశువు ఆరోగ్యంపై అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్ సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు.

తల్లిపాల ప్రాధాన్యత, శిశు పోషణ, తల్లి ఆరోగ్యం, సమతుల్య ఆహారంపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించేందుకు వైద్య ఆరోగ్య, సంక్షేమ శాఖలు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ సూచించారు.

సోమవారం జిల్లా కలెక్టరేట్ ప్రధాన సమావేశ మందిరంలో జిల్లా మహిళా, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ప్రపంచ తల్లిపాల వారోత్సవాల సందర్భంగా రూపొందించిన ప్రత్యేక అవగాహన గోడపత్రికను (పోస్టర్‌ను) జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్ ఆవిష్కరించారు.

ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు బి. చెన్నయ్య, దేవ సహాయం, జిల్లా రెవెన్యూ అధికారి (డీఆర్వో), జిల్లా ఇన్‌చార్జి సంక్షేమ శాఖ అధికారి పాండు, కలెక్టరేట్ ఏవో చంద్రశేఖర్ మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారులు, ఐసీడీఎస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.., తల్లిపాలు శిశువుకు ప్రకృతి ప్రసాదించిన అమూల్యమైన వరమని, పుట్టిన వెంటనే శిశువుకు తల్లిపాలు అందించడం ద్వారా శిశువు ఆరోగ్యవంతంగా ఎదగడంతో పాటు వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుందని అన్నారు.

పుట్టిన తొలి గంటలోనే తల్లిపాలు పట్టించడం అత్యంత ముఖ్యమని, అలాగే తొలి ఆరు నెలల పాటు తల్లిపాలు మాత్రమే ఇవ్వడం వల్ల శిశువుకు అవసరమైన అన్ని పోషకాలు సహజంగానే అందుతాయని తెలిపారు.

తల్లిపాలు శిశువు శారీరక, మానసిక ఎదుగుదలకు ఎంతగానో దోహదపడతాయని, తల్లిపాలు ఇవ్వడం వల్ల తల్లి ఆరోగ్యానికి



కూడా అనేక ప్రయోజనాలు ఉన్నాయని, అందువల్ల ప్రతి గర్భిణి, బాలింతకు తల్లిపాల ప్రాముఖ్యతపై సమగ్ర అవగాహన కల్పించడం మహిళా శిశు సంక్షేమ శాఖ, వైద్య ఆరోగ్య శాఖ, అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆశా కార్యకర్తల ప్రధాన బాధ్యత అని స్పష్టం చేశారు.

జిల్లాలో నిర్వహించే తల్లిపాల వారోత్సవాల సందర్భంగా గ్రామాలు, మండలాలు, పట్టణ ప్రాంతాల్లోని అంగన్వాడీల్లో ప్రత్యేక అవగాహన సమావేశాలు నిర్వహించి, ఇంటింటి ప్రచార కార్యక్రమాలు, అంగన్‌వాడీ కేంద్రాల్లో ప్రత్యేక చర్చలు నిర్వహించాలని అధికారులకు సూచించారు.

తల్లిపాలపై ప్రజల్లో ఉన్న అపోహలను శాస్త్రీయ ఆధారాలతో తొలగించి, ప్రతి తల్లి తన బిడ్డకు తల్లిపాలే ఉత్తమ ఆహారమనే సందేశాన్ని చేరవేయాలని ఆదేశించారు.

పోషకాహార లోపాన్ని తగ్గించడం, శిశు మరణాలను నివారించడం, చిన్నారుల్లో రోగనిరోధక శక్తిని పెంపొందించడం వంటి లక్ష్యాల సాధనలో తల్లిపాలు కీలక పాత్ర పోషిస్తాయని,

ప్రభుత్వం అమలు చేస్తున్న పోషక అభియాన్ కార్యక్రమం లక్ష్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని,

ప్రతి కార్యక్రమం ఫలవంతంగా జరిగేలా అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు.

చెట్ల పెంపకమే పర్యావరణ పరిరక్షణకు మార్గం – అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత వి నరేందర్ రెడ్డి

కరీంనగర్, ఆగస్టు 3: అల్ఫోర్స్ ఇ-టెక్నో పాఠశాలలో ఎన్సీసీ క్యాడెట్ల ఆధ్వర్యంలో హరితహారం కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పించారు.

అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత, వీఎన్ఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు డాక్టర్ వి. నరేందర్ రెడ్డి మాట్లాడుతూ మొక్కలు నాటడం మాత్రమే కాకుండా వాటిని సంరక్షించి పెద్ద చెట్లుగా తీర్చిదిద్దడం ప్రతి ఎన్సీసీ క్యాడెట్ బాధ్యత అని అన్నారు. చెట్ల పెంపకం ద్వారా కాలుష్యాన్ని అరికట్టి పర్యావరణాన్ని పరిరక్షించవచ్చని, చెట్టు మానవాళికి అమూల్యమైన వరమని పేర్కొన్నారు.



దేశభక్తితో పాటు ప్రకృతి భక్తిని కూడా పెంపొందించాలని, “హరితమే మన బలం పర్యావరణమే మన సంపద” అనే సందేశాన్ని ప్రతి ఒక్కరికీ చేరవేయాలని పిలుపునిచ్చారు. చెట్ల సంరక్షణతో సహజ వనరులు పెరిగి అభివృద్ధికి బాటలు పడతాయని చెప్పారు.

కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఏఎన్ఓ సందీప్ సింగ్, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

హలో రజక చలో సిద్దిపేట.... రజక అభివృద్ధికి ప్రతి ఒక్కరూ పని చేద్దాం... తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి

సిద్దిపేట జిల్లా 02-08-2026: తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి ఆధ్వర్యంలో నవంబర్ మాసంలో జరిగే 4వ మహాసభను విజయవంతం చేయాలని రాష్ట్ర అధ్యక్షులు గోపి రజక పిలుపునిచ్చారు. ఆదివారం జిల్లా కేంద్రంలో ప్రవేట్ పంక్షన్ హాల్ జంగంపల్లి ఐలయ్య ఆధ్వర్యంలో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో గోపి రజక, రాష్ట్ర రజక సంఘాల చైర్మన్ బస్వరాజ్ శంకర్, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ విజయ్ గణేష్, లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. దేశంలో, రాష్ట్రంలో అన్ని రంగాలలో ముందుకు పోతున్న రజకుల జీవితాలు మారడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యంగా రజకులు చైతన్యవంతం కావడం తప్ప మరో మార్గం లేదన్నారు. ఇప్పుడున్న పరిస్థితులలో రజక బాంధవులందరు వారి పిల్లలను విద్యావంతులను చేయాలనీ పేర్కొన్నారు.. ఇప్పుడున్న

ఈ తరుణంలో రజకుల కుటుంబాలలో విద్యా పెరిగితేనే చైతన్యం పెరుగుతుందన్నారు. అలాంటి సందర్భంలో చైతన్యం పెరిగితేనే మన హక్కులను



సాధించుకుంటామని చెప్పారు. తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి ఆవిర్భావం నుండి అంచల లంచలుగా ఎదుగుతూ నవంబర్ మాసం చివరి వారంలో సిద్దిపేట జిల్లా కేంద్రంలో రాష్ట్ర రజక కులబందావులతో కలిసి నాలుగో మహాసభను విజయవంతం చేయాలన్నారు...

ఈ కార్యక్రమంలో రాష్ట్ర యూత్ గౌరవ అధ్యక్షుడు సంగెం ఎల్లన్న, రాష్ట్ర ఉప అధ్యక్షుడు సంబరాజు కుమార్, రాష్ట్ర అధికార ప్రతినిధి ముత్యాల నరసింగరావు, సిద్దిపేట జిల్లా యూత్ అధ్యక్షుడు చింతకింది కరుణాకర్, మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు శాగంటి వెంకటేష్, నార్లగిరి కుమార స్వామి, సి హెచ్. యాదగిరి, జూపల్లి నర్సింలు, దుర్గయ్య , గణపతి చందూ, గణపతి నర్సింలు, రిటైర్డ్ నవీ ఏం ప్రభాకర్, చెన్నయ్య, లక్ష్మయ్య, సిద్దయ్య, మహేష్, సోమయ్య, భిక్షపతి, మల్లయ్య,

శ్రీ శాంభవి కూచిపూడి ఆర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో ఘనంగా శిష్య రత్న పురస్కారాల ప్రదానోత్సవం ఘనంగా నిర్వహించారు

హైదరాబాద్ ఆగస్టు 02 (వన్ నేషన్ ప్రతినిధి): భాస్కర్ ఆడిటోరియం బి ఎం బిర్లా మందిర్ లోశ్రీ శాంభవి కూచిపూడి ఆర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా “శిష్య రత్న పురస్కారాలు--2026” కార్యక్రమం నిర్వహించారు. భారతీయ సాంప్రదాయ నృత్యకళ అయిన కూచిపూడిని ప్రోత్సహించడం, ప్రతిభావంతులైన శిష్యులను నత్కరించడం లక్ష్యంగా ఈకార్యక్రమాన్నిఅత్యంతవైభవంగానిర్వహించారు.కార్యక్రమానికి ప్రముఖ నృత్యకారులు, కళాకారులు, కళాభిమానులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేశారు. ఈ సందర్భంగా కూచిపూడి నృత్యరంగంలో విశిష్ట సేవలు అందించిన ప్రముఖులను శిష్య రత్న పురస్కారం--2026తో సన్మానించారు. అనంతరం విద్యార్థుల నృత్య ప్రదర్శనలు ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమాన్ని శ్రీ శాంభవి కూచిపూడి ఆర్ట్స్ అకాడమీ ఆర్గనైజర్, దొండ్ల పూజిత కోఆర్డినేటర్,అకాడమీ గురువు సుమెద జోషి సమన్వయంచేయగాఆవిఆర్ట్యంలోకార్యక్రమంవిజయవంతంగా సాగింది. భారతీయ సంస్కృతి, సంప్రదాయ కళలను భావితరాలకు చేరవేయాలంటే ఇలాంటి కళా



కార్యక్రమాలునిరంతరంనిర్వహించాల్సిన అవసరం ఉందని నిర్వాహకులు పేర్కొన్నారు. ఈ వేడుకలో పలువురుప్రముఖకళాకారులు,తల్లిదండ్రులు, విద్యార్థులు, కళాభిమానులు పాల్గొని నిర్వాహకులను అభినందించారు. కార్యక్రమం ఆధ్యాత్మిక, సాంస్కృతిక వాతావరణంలో ఘనంగా ముగిసింది. ఈ కార్యక్రమంలో సంఖ్యా శాస్త్ర నిపుణులు దైవజ్ఞ శర్మ తదితరులు పాల్గొన్నారు

ఎన్టీఆర్ నగర్ అంగనవాడి కేంద్రంలో ఘనంగా నిర్వహించిన తల్లిపాల వారోత్సవాలు

భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి ఆగస్టు 03 తెలంగాణ పవర్ : ప్రపంచ తల్లి పాల వారోత్సవాల్లో భాగంగా ఆగస్టు 1 నుండి ఆగస్టు 8 వరకు జరుగుతున్న తల్లి పాలవారోత్సవాలను పురస్కరించుకొని సోమవారం స్థానిక ఎన్టీఆర్ నగర్ అంగన్వాడీ కేంద్రంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా అంగనవాడి న్యూల్ టీచర్ వీనం లీలావతి, మాట్లాడుతూ..బిడ్డ పుట్టిన మొదటి గంటలోనే ముర్రుపాలు ఇవ్వడం మంచిది ముర్రు పాలలో రోగ నిరోధక శక్తి అధికంగా ఉంటుంది, ముర్రుపాలు తాగడం వల్ల అనారోగ్యానికి గురి కాకుండా ఆరోగ్యంగా ఉంటారు.

6 నెలల వరకు బిడ్డకు తల్లిపాలు మాత్రమే ఇవ్వాలి, 2 సంవత్సరాల వరకు తల్లిపాలతో పాటు అనుబంధ ఆహారం ఇవ్వడం యొక్క ప్రాముఖ్యత గురించి తల్లులకు అవగాహన కల్పించారు.ఏఎన్ఎం పూలకుమారి



మాట్లాడుతూ...తల్లి పాలలో రోగనిరోధక శక్తి ఉంటుందని, బిడ్డ ఎదుగుదలకు, మేధో వికాసానికి తల్లి పాలే సర్వోత్తమమైన ఆహారం అని తెలిపారు. ఫార్ములా పాలకు బదులుగా తల్లి పాలనే ప్రోత్సహించాలని సూచించారు.అనంతరం గర్భిణీలు, బాలింతలకు పోషకాహారం, శుభ్రత గురించి అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో ఏ యన్ యం విజయ,ఎల్ యఫ్ హెచ్ వి ఇందిరా,ఆశా వర్కర్లు కంగాల విజయ కుమారి, ఉప్పుతల నీల, లావుడియా నీలావతి, స్కూల్ టీచర్స్ శ్రీదేవి, మధురిమ మరియు గర్భిణీలు, బాలింతలు తల్లులు గ్రామ మహిళలు పాల్గొన్నారు.

మణుగూరు ఏరియా ఓసీ-2 డీప్ సైడ్ బ్లాక్‌ను వేలంలో సింగరేణి దక్కించుకోవడం మణుగూరు భవిష్యత్తుకు చారిత్రక అవసరం ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు

భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి ఆగస్టు 03 తెలంగాణ పవర్ : మణుగూరు ఏరియాలోని అత్యంత కీలకమైన ఓసీ-2 డీప్ సైడ్ బ్లాక్ వేలంలో సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ దక్కించుకోవడం పట్ల పినపాక నియోజకవర్గ శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు హర్షం వ్యక్తం చేశారు.



ఈ సందర్భంగా సోమవారం ఎమ్మెల్యే మాట్లాడుతూ, ఈ బ్లాక్‌ను సింగరేణికే కేటాయించాలని తాము గతంలో అసెంబ్లీ లో ప్రస్తావించడం పలుమార్లు రాష్ట్ర ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి,జిల్లా మంత్రులు మరియు సంబంధిత శాఖల అధికారులు దృష్టికి తీసుకెళ్లడం జరిగింది అని తెలిపారు. దీనికోసం నిరంతరం చేసిన కృషి నేడు ఫలించిందని అన్నారు.

ఈ విజయానికి కారకులైన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కకి, జిల్లా మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు, సంబంధిత శాఖల అధికారులుకు ఎమ్మెల్యే హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఓసీ-2 డీప్ సైడ్ బ్లాక్ సింగరేణికి దక్కడం మణుగూరు ప్రాంత అభివృద్ధికి ఎంతగానో దోహదపడుతుంది అని అంతేకాకుండా బొగ్గు ఉత్పత్తి మరింత పెరగడంతో పాటు సింగరేణి సంస్థకు దీర్ఘకాలిక భవిష్యత్తు లభిస్తుందని పేర్కొన్నారు. అలాగే వేలాది మంది కార్మికులకు ప్రత్యక్ష, పరోక్ష ఉపాధి అవకాశాలు కొనసాగడంతో పాటు స్థానిక యువతకు ఉద్యోగ అవకాశాలు పెరుగుతాయని చెప్పారు.

ఈ ప్రాజెక్టు వల్ల మణుగూరు పట్టణంతో పాటు పరిసర ప్రాంతాల్లోని వ్యాపారాలు,వాణిజ్య, రవాణా, చిన్నచిన్న వ్యాపారాలు, మరింత అభివృద్ధి చెందుతాయని, స్థానిక ఆర్థిక వ్యవస్థ బలోపేతం అవుతుందని ఎమ్మెల్యే అభిప్రాయపడ్డారు.

ఈ సందర్భంగా. తన కృషి కి ఫలితంగా దక్కిన ఈ అరుదైన విజయానికి కారకులైన అధికార యంత్రాంగానికి ధన్యవాదాలు తెలుపుతూ ఇదే స్ఫూర్తితో మణుగూరు ప్రాంత అభివృద్ధికి అవసరమైన మరిన్ని పరిశ్రమలు, ఉద్యోగావకాశాలు తీసుకురావడానికి తమ వంతు కృషి నిరంతరం కొనసాగుతుందని స్పష్టం చేశారు.

సినిమా

బట్వారా 1947 ట్రైలర్ విడుదల



బాలీవుడ్ యాక్షన్ స్టార్ సన్నీ డియోల్ నటిస్తున్న మోస్ట్ అవేటెడ్ హిస్టారికల్ డ్రామా 'బట్వారా 1947' నుంచి క్రేజీ అప్‌డేట్ వచ్చింది. తాజాగా ఈ సినిమా నుంచి ట్రైలర్‌ను విడుదల చేశారు. దేశ విభజన నాటి భయానక పరిస్థితులు, ద్వేషం మధ్య ఒక వ్యక్తి చూపించిన అసాధారణ ధైర్యం నేపథ్యంలో సాగే భావోద్వేగభరిత చిత్రంగా ఈ చిత్రం




రాబోతున్నట్లు ట్రైలర్ చూస్తే అర్థమవుతుంది. ఇక ఈ చిత్రాన్ని స్వాతంత్ర్య దినోత్సవ కానుకగా ఆగస్టు 14న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదల చేయబోతున్నట్లు చిత్రబృందం ప్రకటించింది. గతంలో 'ఘాయల్', 'దామిని', 'ఘాతక్' వంటి ఇండస్ట్రీ హిట్లను అందించిన స్టార్ డైరెక్టర్ రాజ్‌కుమార్ సంతోషి, సన్నీ డియోల్ కాంబినేషన్‌లో చాలా ఏళ్ల తర్వాత వస్తున్న సినిమా కావడంతో దీనిపై భారీ అంచనాలు ఉన్నాయి. ఈ ప్రతిష్టాత్మక ప్రాజెక్ట్‌ను మిస్టర్ పర్ఫెక్ట్ ఆమిర్ ఖాన్ తన 'ఆమిర్ ఖాన్ ప్రొడక్షన్స్' బ్యానర్‌పై అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తుండటం విశేషం. ఈ చిత్రంలో సన్నీ డియోల్ సరసన సీనియర్ స్టార్ హీరోయిన్ ప్రీతి జింతా నటిస్తుండగా, శబానా అజ్మీ, అలీ ఫజల్, కరణ్ డియోల్, కనికా కపూర్, సర్గమ్ సింగ్, ఖుషీ హజారే కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఆస్కార్ గ్రహీత ఎ.ఆర్. రెహమాన్ ఈ చిత్రానికి అద్భుతమైన సంగీతాన్ని అందిస్తున్నారు.

హారర్ థ్రిల్లర్ '418' విడుదల వాయిదా



మైత్రీ మూవీ మేకర్స్ నిర్మాణంలో రూపొందుతున్న హారర్ థ్రిల్లర్ '418' కోసం ఎదురుచూస్తున్న సినీ అభిమానులకు స్వల్ప నిరాశ ఎదురైంది. జూలై 31న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదల కావాల్సిన ఈ చిత్రాన్ని వాయిదా వేస్తున్నట్లు చిత్ర నిర్మాణ సంస్థ అధికారికంగా ప్రకటించింది. సోషల్ మీడియా వేదికగా ఈ విషయాన్ని వెల్లడించిన మైత్రీ మూవీ మేకర్స్, సినిమా విడుదలను వాయిదా వేస్తున్నామని తెలిపింది. అయితే ఈ నిర్ణయం వెనుక ఉన్న కారణాలను మాత్రం వెల్లడించలేదు. త్వరలోనే కొత్త విడుదల తేదీని ప్రకటిస్తామని అభిమానులకు హామీ ఇచ్చింది. ప్రస్తుతం చిత్రబృందం విడుదల వాయిదాకు సంబంధించి ఎలాంటి అధికారిక కారణం చెప్పలేదు. దీంతో సినిమా పోస్ట్ ప్రొడక్షన్ పనులు, విజువల్ ఎఫెక్ట్స్, సాంకేతిక అంశాలు లేదా విడుదల ప్రణాళికలో మార్పుల వల్ల ఈ నిర్ణయం తీసుకున్నారా అనే చర్చ సినీ వర్గాల్లో సాగుతోంది. అయితే ఈ అంశాలపై అధికారిక స్పష్టత రావాల్సి ఉంది. '418' ఒక ఇంటెన్స్ హారర్ థ్రిల్లర్‌గా రూపొందుతోంది. ఇప్పటికే విడుదలైన ప్రచార సామగ్రి సినిమాపై ఆసక్తిని పెంచింది. ముఖ్యంగా సస్పెన్స్, భయానక అంశాలతో కథను తెరకెక్కిస్తున్నట్లు ప్రచారం జరుగుతుండటంతో ఈ సినిమాపై ప్రేక్షకుల్లో మంచి అంచనాలు ఏర్పడ్డాయి. ఈ చిత్రంలో ప్రీతి పగడాల కథానాయికగా నటిస్తున్నారు. ఆమెతో పాటు చరణ్ లక్కరాజు, సూర్య రాజ్ తదితరులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. కొత్త తరహా కథాంశంతో తెరకెక్కుతున్న ఈ సినిమాలో ప్రతి పాత్రకూ కథలో ప్రత్యేక ప్రాధాన్యం ఉంటుందని సినీ వర్గాలు చెబుతున్నాయి. ఈ చిత్రానికి మరో ప్రధాన ఆకర్షణ దర్శకుడు ప్రశాంత్ నీల్ మద్దతు. ఆయన ఈ ప్రాజెక్ట్‌కు అనుబంధంగా ఉండటం వల్ల 418 పై ప్రారంభం నుంచే మంచి బజ్ ఏర్పడింది. ఆయన పేరు జత కావడంతో సినిమా స్థాయిపై ప్రేక్షకుల్లో ఆసక్తి మరింత పెరిగింది. ఈ చిత్రానికి కీర్తన్ నాదగౌడ దర్శకత్వం వహిస్తుండగా, వెంకీ జీజీ సంగీతం అందిస్తున్నారు. హారర్‌తో పాటు థ్రిల్లింగ్ ఎలిమెంట్స్‌ను సమపాళ్లలో మేళవిస్తూ దర్శకుడు సినిమాను రూపొందిస్తున్నట్లు తెలుస్తోంది. విడుదల వాయిదా పడినప్పటికీ, సినిమా విడుదలపై చిత్రబృందం పూర్తి నమ్మకంతో ఉంది.

త్వరలోనే రాకా షూటింగ్‌లోకి అల్లు అర్జున్




ఐకాన్ స్టార్ అల్లు అర్జున్,స్టార్ డైరెక్టర్ అట్లీ కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న ప్రతిష్టాత్మక పాన్-ఇండియా చిత్రం రాకా పై అభిమానుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి. కొత్త షూటింగ్ షెడ్యూల్‌కు సంబంధించిన ఆసక్తికరమైన వార్త సినీ వర్గాల్లో చక్కర్లు కొడుతోంది. తాజా సమాచారం ప్రకారం, చిత్రబృందం త్వరలో ప్రారంభం కానున్న కొత్త షెడ్యూల్‌లో అల్లు అర్జున్ ఇంట్రడక్షన్ సీన్ చిత్రీకరించనుంది. ఈ సీన్‌ను సినిమాకే హైలైట్‌గా నిలిచేలా అత్యంత భారీ స్థాయిలో ఎ÷-లాన్ చేసినట్లు తెలుస్తోంది.ఈ ఎపిసోడ్ కోసం ప్రత్యేకంగా భారీ సెట్‌ను నిర్మించినట్లు సమాచారం. అట్లీ మార్క్ స్టైలిష్ విజువల్స్, హై వోల్టేజ్ యాక్షన్‌తో బన్నీ ఎంట్రీ ప్రేక్షకులకు గూస్‌బంప్స్ ఇచ్చేలా ఉండబోతుందనే టాక్ వినిపిస్తోంది. ఈ చిత్రంలో అల్లు అర్జున్ ఇప్పటివరకు కనిపించని వైల్డ్ అండ్ రగ్గడ్ లుక్‌లో కనిపించనున్నారని ఇండస్ట్రీ వర్గాలు చెబుతున్నాయి. ముఖ్యంగా ఇంట్రడక్షన్ సీన్‌లో ఆయన మేకోవర్, బాడీ లాంగ్వేజ్, యాక్షన్ స్టైల్ అభిమానులను ఆశ్చర్యపరిచేలా ఉంటాయని సమాచారం. 'పుష్ప' తర్వాత మరోసారి పూర్తిగా భిన్నమైన పాత్రలో బన్నీ కనిపించనున్న నేపథ్యంలో ఈ సినిమాపై అంచనాలు మరింత పెరిగాయి. 'రాకా'లో హీరోయిన్‌గా బాలీవుడ్ స్టార్ దీపికా పదుకొణె నటిస్తున్న సంగతి తెలిసిందే. ఆమెతో పాటు మృణాల్ ఠాకూర్, జాన్వీ కపూర్ కూడా కీలక పాత్రల్లో కనిపించనున్నారని ప్రచారం జరుగుతోంది. ముగ్గురు స్టార్ హీరోయిన్లు ఒకే సినిమాలో భాగం కావడం ఈ ప్రాజెక్ట్‌కు మరో ప్రత్యేక ఆకర్షణగా మారింది. సినీ వర్గాల్లో వినిపిస్తున్న సమాచారం ప్రకారం, 'రాకా' కథ మాఫియా ప్రపంచం చుట్టూ తిరుగుతుందని తెలుస్తోంది. ఓ శక్తివంతమైన డాన్ జీవితాన్ని కేంద్రంగా చేసుకుని యాక్షన్, ఎమోషన్స్, థ్రిల్లింగ్ మలుపులతో కథ సాగనున్నట్లు ప్రచారం జరుగుతోంది. అట్లీ తన గత చిత్రాల మాదిరిగానే కమర్షియల్ ఎలిమెంట్స్‌తో పాటు భారీ విజువల్ ట్రీట్‌ను అందించేందుకు సిద్ధమవుతున్నారని సమాచారం. ఈ ప్రతిష్టాత్మక చిత్రాన్ని ప్రముఖ నిర్మాణ సంస్థ సన్ పిక్చర్స్ అత్యంత భారీ బ్జడెట్‌తో నిర్మిస్తోంది.



పొలిమేర-3 లో అర్జున్

టాలీవుడ్‌లో హారర్, మిస్టరీ థ్రిల్లర్ జానర్‌లో ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న 'పొలిమేర' ఫ్రాంచైజీ ఇప్పుడు మూడో భాగంతో ప్రేక్షకుల ముందుకు రానుంది. మొదటి భాగం ఓటీటీలో సంచలన విజయాన్ని నమోదు చేయగా, రెండో భాగం థియేటర్లలో భారీ వసూళ్లు సాధించి ఈ ఫ్రాంచైజీని మరో స్థాయికి తీసుకెళ్లింది. ఇప్పుడు 'పొలిమేర 3' పై అభిమానుల్లో భారీ అంచనాలు నెలకొన్న వేళ, చిత్రబృందం ప్రకటించిన తాజా అప్‌డేట్ సినిమాపై మరింత ఆసక్తిని పెంచుతోంది. మూడో భాగంలో సీనియర్ నటుడు, 'యాక్షన్ కింగ్' అర్జున్ సర్జా కీలక పాత్రలో నటిస్తున్నట్లు చిత్రబృందం అధికారికంగా ప్రకటించింది. ఈ సందర్భంగా విడుదల చేసిన ప్రత్యేక ప్రమోషనల్ వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. అర్జున్ ఎంట్రీతో 'పొలిమేర 3' కథ మరింత విస్తృతంగా, భారీ స్థాయిలో ఉండబోతుందనే సంకేతాలు కనిపిస్తున్నాయని సినీ వర్గాలు అభిప్రాయపడుతున్నాయి. హారర్, మిస్టరీతో పాటు యాక్షన్ అంశాలు కూడా ఈసారి మరింత బలంగా ఉండనున్నాయనే చర్చ సాగుతోంది. దర్శకుడు అనిల్ విశ్వనాథ్ తెరకెక్కించిన 'మా ఊరి పొలిమేర' ఎలాంటి అంచనాలు లేకుండా నేరుగా ఓటీటీలో విడుదలై ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుంది. గ్రామీణ నేపథ్యంలో మంత్రతంత్రాలు, చేతబడులు, మూఢనమ్మకాల చుట్టూ తిరిగే కథ ప్రేక్షకులకు కొత్త అనుభూతిని ఇచ్చింది. ఈ సినిమాతో హాస్యనటుడు సత్యం రాజేష్ పూర్తి స్థాయి హీరోగా, నటుడిగా ప్రశంసలు అందుకున్నారు. ఆయన నటన, కథలోని ట్విస్టులు, థ్రిల్లింగ్ అంశాలు సినిమాను ప్రత్యేకంగా నిలబెట్టాయి. మొదటి భాగం విజయంతో ఉత్సాహంగా రెండో భాగాన్ని థియేటర్ల కోసం భారీ స్థాయిలో రూపొందించారు. 'పొలిమేర 2' విడుదల తర్వాత ప్రేక్షకుల నుంచి అద్భుత స్పందన లభించింది. మిస్టరీ, హారర్, భావోద్వేగాల మేళవింపుతో తెరకెక్కిన ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద మంచి వసూళ్లు సాధించి నిర్మాతలకు లాభాలను తెచ్చిపెట్టింది.ఇప్పుడు మూడో భాగం గత రెండు చిత్రాల కంటే మరింత భారీ స్థాయిలో రూపొందుతున్నట్లు తెలుస్తోంది. ఇటీవల విడుదలైన 'బ్లస్ట్' చిత్రంతో అర్జున్ సర్జా మరోసారి తన నటనతో ప్రేక్షకులను ఆకట్టుకున్నారు.



ప్యారడైజ్ స్పెషల్ సాంగ్ కోసం కీర్తి సురేశ్?

నేచురల్ స్టార్ నాని, దర్శకుడు శ్రీకాంత్ ఓదెల కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న భారీ పాన్ ఇండియా చిత్రం ది ప్యారడైజ్ పై ఇప్పటికే భారీ అంచనాలు నెలకొన్నాయి. 'దసరా' వంటి బ్లాక్‌బస్టర్ తర్వాత వీరిద్దరి కాంబోలో వస్తున్న సినిమా కావడంతో అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఈ నేపథ్యంలో సినిమాకు సంబంధించిన ఓ వార్త ఇప్పుడు ఫిలింనగర్‌లో చర్చనీయాంశంగా మారింది. తాజా ప్రచారం ప్రకారం, ఈ చిత్రంలో ఉండే ఓ హై-వోల్టేజ్ మాస్ స్పెషల్ సాంగ్ కోసం జాతీయ అవార్డు గ్రహీత కీర్తి సురేష్‌ను తీసుకోవాలని మేకర్స్ ఆలోచిస్తున్నట్లు వార్తలు వినిపిస్తున్నాయి. అయితే దీనిపై ఇప్పటివరకు చిత్రబృందం నుంచి ఎలాంటి అధికారిక ప్రకటన రాలేదు. ఈ ప్రచారం నిజమైతే నాని, కీర్తి సురేష్ కాంబినేషన్ మరోసారి ప్రేక్షకుల ముందుకు రానుంది. గతంలో వీరిద్దరూ కలిసి నటించిన 'నేను లోకల్' మంచి విజయాన్ని అందుకుంది. అనంతరం శ్రీకాంత్ ఓదెల దర్శకత్వంలో వచ్చిన దసరాస లోనూ ఈ జంట మరోసారి ఆకట్టుకుని బాక్సాఫీస్ వద్ద భారీ విజయాన్ని నమోదు చేసింది. ఇప్పుడు అదే దర్శకుడు తెరకెక్కిస్తున్న ది ప్యారడైజ్ లో కీర్తి సురేష్ ప్రత్యేక గీతంలో కనిపించే అవకాశం ఉందనే వార్త అభిమానుల్లో ఆసక్తిని మరింత పెంచుతోంది. ఈ చిత్రానికి సంగీత దర్శకుడిగా అనిరుధ్ రవిచందర్ పని చేస్తున్నారు. ఇప్పటికే ఆయన అందించిన పాటలు దేశవ్యాప్తంగా భారీ ఆదరణ పొందుతున్నాయి. ఒకవేళ కీర్తి సురేష్ స్పెషల్ సాంగ్‌లో కనిపిస్తే, అనిరుధ్ మాస్ బీట్‌కు ఆమె డ్యాన్స్ మరో ప్రత్యేక ఆకర్షణగా నిలిచే అవకాశముందని సినీ వర్గాలు అభిప్రాయపడుతున్నాయి. కీర్తి సురేష్ తెలుగు ప్రేక్షకులకు 'నేను శైలజ' సినిమాతో పరిచయమయ్యారు. తొలి చిత్రంతోనే తన సహజ నటనతో ప్రేక్షకులను ఆకట్టుకున్న ఆమె, తర్వాత మహానటి లో సావిత్రి పాత్రను అద్భుతంగా పోషించి జాతీయ ఉత్తమ నటి అవార్డును అందుకున్నారు. ఆ తర్వాత 'సర్కారు వారి పాట', 'భోళా శంకర్' వంటి పెద్ద చిత్రాల్లో నటించి తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారు. కమర్షియల్ చిత్రాలతో పాటు నటనకు ప్రాధాన్యం ఉన్న పాత్రలను కూడా సమానంగా ఎంపిక చేసుకుంటూ ముందుకు సాగుతున్నారు. ప్రస్తుతం కీర్తి సురేష్ పలు క్రేజీ ప్రాజెక్ట్‌లతో బిజీగా ఉన్నారు. విజయ్ దేవరకొండ సరసన తెరకెక్కుతున్న 'రౌడీ జనార్దన్' చిత్రంతో పాటు, దర్శకుడు అనిల్ రావిపూడి రూపొందిస్తున్న వెంకటేష్,కళ్యాణ్ రామ్ మల్టీస్టారర్ చిత్రంలో కూడా ఆమె కథానాయికగా నటిస్తున్నారు. ఈ క్రమంలో ది ప్యారడైజ్ లో స్పెషల్ సాంగ్ చేసే అవకాశం ఉందనే ప్రచారం మరింత ఆసక్తిని రేకెత్తిస్తోంది.



Edited, Printed, Published and Owned by NASREEN KHAN , Printed at M/s DATTASAI GRAPHICS :1-1-651/8, Gandhi Nagar, Hyderabad-500 080
Published from H.No.1-7-137, Flat 402, Vijaysai Apartments, Zamistanpur, Musheerabad, Hyderabad- 20, (Telangana) Editor:Nasreen Khan, Ph : 040-27602786, Cell : 965243981 .R.N.I.No.TELTEL/2013/51844